ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

బాపట్ల జిల్లా వార్తలు

5

శుక్రవారం 11 జూలై 2025



## ధాన్యం బకాయిలు విడుదల

### జిల్లా రైతులకు రూ.18.24 కోట్లు

(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

జిల్లాలో ధాన్యం విక్రయించిన రైతుల బకాయిలు రూ.24.55 కోట్లను గురువారం ప్రభు త్వం విడుదల చేసింది. రబీ సీజన్‌లో పండించిన ధాన్యాన్ని రైతు సేవా కేంద్రాల ద్వారా ప్రభు త్వం కొనుగోలు చేసింది. పల్నాడు, బాపట్ల జిల్లాలకు సంబంధించిన రైతులు ధాన్యాన్ని పెద్దఎ త్తున విక్రయించారు. ఇందుకు సంబంధించి పల్నాడు జిల్లాలో 359 మంది రైతులకు రూ.6.29 కోట్లు, బాపట్ల జిల్లాలో 1200 మంది రైతులకు సుమారు రూ.18.24 కోట్లు బకాయిలను చెల్లించాల్సి ఉంది. ఖరీఫ్ సాగు పనులు ప్రారంభించినా చేతిలో నగదు లేక.. రబీ ధాన్యం నగదు కోసం రైతులు ఎదురుచూస్తున్న తరుణంలో వారికి ప్రభుత్వం తీపికబురు అందించింది.

# మదినిండుగా.. బడి పండుగ

- ఆటపాటలు నృత్యాలతో విద్యార్థుల సందడి
- పాఠశాలల ఆవరణలో మొక్కలు నాటిన తల్లిదండ్రులు
- మొక్కల పంపిణీ.. తల్లి పేరుతో నాటిన విద్యార్థులు

### ఉత్సాహంగా మెగా పీటీఎం 2.0




వలపర్ల ప్రభుత్వ పాఠశాలలో ఎమ్మెల్యే ఏలూరికి స్వాగతం పలుకుతున్న చిన్నారులు



వేమూరు మండలం జంపని హైస్కూల్‌లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందిస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు



చీరాలలోని ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాల విద్యార్థినులతో ఎమ్మెల్యే కొండయ్య



రేపల్లె : మున్సిపల్ హైస్కూల్లో విద్యార్థులతో సహబంతి భోజనంలో పాల్నొన్న మంత్రి అనగాని సత్యప్రసాద్




మేదరమెట్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన పీటీఎంలో మాట్లాడుతున్న మంత్రి రవికుమార్



బాపట్ల : సూర్యలంక రోడ్డులో గల సరస్వతీమెమోరియల్ ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో విద్యార్థినులతో ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ

(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

పిల్లలతో కలిసి తల్లిదండ్రులు గురువారం పాఠశాలలకు తరలిరాగా ఉత్సాహపూరిత వాతావరణంలో మెగా పీటీఎం 2.0 జరిగింది. పచ్చని కొబ్బరి మట్టలు, మామిడి తోరణాలు, రంగురంగుల కాగితాలతో పాఠశాలలను విద్యార్థులు అలంకరించి పండుగ వాతావరణం కల్పించారు. ఆటపాటలతో విద్యార్థులు సందడి చేయగా.. పిల్లల నైపుణ్యాలను చూసి.. తెలుసుకుని పెద్దలు సంబరపడ్డారు. పాఠశాలల అభివృద్ధిలో తల్లిదండ్రులు.. పూర్వ విద్యార్థులు.. ప్రజలు భాగస్వామ్యం పెంచి మరింత బలోపేతం చేసేందుకు విద్యాలయాల్లో నిర్వహించిన ఉపాధ్యాయులు.. తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశాలు వేడుకగా జరిగాయి. మదినిండుగా బడి పండుగ కోలాహలంగా జరిగింది. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో పీటీఎం 2.0 వేడుకగా జరిగింది. తల్లిదండ్రులు.. అతిథిలకు విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. తల్లుల కాళ్లకు పూలతో పూజలు చేసి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. తల్లి పేరుతో మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మొక్కలు నాటిన విద్యార్థులకు గ్రీన్‌కార్డులు అందజేశారు. తల్లిదండ్రులు కూడా పాఠశాలల ప్రాంగణాల్లో మొక్కలు నాటారు. ఎమ్మెల్యేల నుంచి

(మిగతా 6లో)

- రేపల్లెలోని మున్సిపల్ హైస్కూల్‌లో జరిగిన మెగా పీటీఎంలో పాల్గొని మంత్రి అనగాని సత్యప్రసాద్ పాల్గొన్నారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. దేశంలో తొలిసారిగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను ఒకే వేదికపై కలిపి విద్యావ్యవస్థలో కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టిన ఘనత ప్రభుత్వానిదన్నారు.
- మేదరమెట్లలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ వెంకట మురళితో కలిసి మంత్రి గొట్టిపాటి రవికుమార్ పాల్గొన్నారు. 452 సైకిళ్లను విద్యార్థులకు పంపిణీ చేశారు. తల్లిదండ్రులు కోరినట్లు మరుగుదొడ్లు, బాలికలకు ప్రత్యేక గది, రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు.
- వేమూరు మండలం జంపనిలోని జడ్పీ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆనందబాబు హాజరయ్యారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, టీచర్ల మధ్య బంధాన్ని బలోపేతం చేయడానికి మెగా పీటీఎం ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే తెలిపారు.
- పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పలపర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన కెమిస్ట్రీ ల్యాబ్‌ను ప్రారంభించారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా సీఎం చంద్రబాబు పాలన చేస్తున్నారన్నారు.
- బాపట్లలోని సరస్వతి మెమోరియల్ బాలికల పాఠశాలలో జరిగిన పీటీఎంలో ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ పాల్గొన్నారు. పేదరికం నుంచి కుటుంబాలను బయటపడేసే ఒకే ఒక్క ఆయుధం విద్య అని, అందుకే ప్రభుత్వం విద్యా రంగంపై ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు.
- చీరాలలోని ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాలలో నిర్వహించిన మెగా పీటీఎంలో ఎమ్మెల్యే కొండయ్య పాల్గొన్నారు. మధ్యాహ్న భోజనం పథకంలో సన్న బియ్యం వినియోగించి, విద్యార్థుల ఆకలి తీర్చడంతో పాటు వారి అవసరాలు ఏమిటో కనుక్కుని వాటిని తీర్చడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు.

## 61 రోడ్లకు రూ.16.12 కోట్లు

### రైతుల కోసం 58 లింకు రోడ్ల నిర్మాణం

### ఆంధ్రజ్యోతితో ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు

వేమూరు, జూలై 10 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలోని 61 రోడ్ల నిర్మాణానికి రూ.16.12 కోట్లు మంజూరైనట్లు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు గురువారం ఆంధ్రజ్యోతికి తెలిపారు. రైతులు, గ్రామీణుల కోసంగా రోడ్లు నిర్మిస్తామన్నారు. పొలాల్లోని దిగుబడులను రైతులు రవాణా చేసుకునేందుకు 58 లింకు రోడ్ల నిర్మాణానికి రూ.13 కోట్ల 9 లక్షలు మంజూరు అయ్యాయన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా 50 కి.మీ దూరం కలిగిన మెటల్ రోడ్ల నిర్మాణం చేపడతామన్నారు. అమృతలూరు మండలంలో పది రోడ్లకు రూ.కోటి 96 లక్షలు, వేమూరు మండలంలో 13 రోడ్లకు రూ.2కోట్ల 36 లక్షలు, చుండూరు మండలంలో 27 రోడ్లకు రూ.4 కోట్ల 98 లక్షలు, భట్టిప్రోలు మండంలో నాలుగు రోడ్లకు రూ.3 కోట్ల 19 లక్షలు, కొల్లూరు మండలంలో మూడు రోడ్లకు రూ.60 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. జిల్లా మినరల్ డెవలప్‌మెంట్ నిధుల ద్వారా మూడు గ్రామాలకు సంబంధించిన పూర్తిగా దెబ్బతిన్న రోడ్ల నిర్మాణానికి రూ.3.22 కోట్లు నిధులు మంజూరు అయ్యాయన్నారు. వేమూరు మండలంలో తెనాలి, కొల్లూరు ఆర్ అండ్ బీ రోడ్డు నుంచి బూతుమల్లి గ్రామంలోకి వెళ్లే మార్గానికి రూ.92 లక్షలు, భట్టిప్రోలు మండలంలో తాతావారిపాలెం నుంచి సూరేపల్లి వెళ్లే రోడ్డుకు రూ.కోటి, వరికూటివారిపాలెం రోడ్డుకు రూ.కోటి 30 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. ఆయా రోడ్ల నిర్మాణ పనులను త్వరలో ప్రారంభిస్తామన్నారు.

## 2027 జనగణన..!

● కొన్ని నెలల్లో ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశం ● జిల్లాల వారీగా రానున్న జనాభా లెక్కల స్పష్టత ● గణాంకాల ఆధారంగా అభివృద్ధి, సంక్షేమానికి ప్రణాళిక ●నేడు ప్రపంచ జనాభ దినోత్సవం

8



సభా స్థలిలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు



పూర్తయిన సిట్టింగ్ ఏర్పాట్లు

## నేడు వెలగపూడిలో జనాభా దినోత్సవం

### హాజరుకానున్న సీఎం చంద్రబాబు.. భారీగా ఏర్పాట్లు

తుళ్లూరు(వెలగపూడి), జూలై 10 (ఆంధ్రజ్యోతి): రాజధాని అమరావతి పరిధిలోని వెలగపూడి రాష్ట్ర సచివాలయం సమీపంలో శుక్రవారం జరిగే ప్రపంచ జనాభా దినోత్సవానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో అధికారులు భారీగా ఏర్పాట్లు చేశారు. ఆయా ఏర్పాట్లను గురువారం రాష్ట్ర ఫైనాన్స్ అండ్ ప్లానింగ్ ప్రిన్సిపల్ సెక్రటరి పీయూష్‌కుమార్, జా యింట్ సెక్రటరి అనంతశంకర్, ఎస్పీ సతీష్‌కుమార్, జేసీ భార్గవతేజ పరిశీలించారు. సభా స్థలి ఏర్పాట్లు, సిట్టింగ్, వాహనాల పార్కింగ్, తాగునీరు, పారిశుధ్య పనులకు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి పాల్గొనే ఈ కార్యక్రమం విజయ వంతానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ రవికుమార్, సీఆర్డీఏ ఈఈ శ్రీనివాసరావు, జడ్పీ సీఈవో జ్యోతిబసు, డ్వామా పీడీ శంకర్, డీపీవో నా గసాయికుమార్, డీఎస్‌డబ్ల్యూ ఆర్‌ఐ సురేష్, తుళ్లూరు, గుంటూరు తూర్పు తహసీల్దార్లు సుజాత, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.


## సాగర్‌కు జలకళ

### 540 అడుగులకు చేరిన నీటి మట్టం

### శ్రీశైలం నుంచి 1.20 లక్షల క్యూసెక్కులు

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

నాగార్జున సాగర్ జలాశయం జలకళ సంతరించుకుంటోంది. శ్రీశైలం నుంచి 1.20 క్యూసెక్కుల ప్రవాహం కొనసాగుతోంది. రెండు రోజుల్లో 22 టీఎంసీల నీటి నిల్వ పెరిగింది. సాగర్ పూర్తిస్థాయి నీటి మట్టం 590 అడుగులు కాగా గురువారం సాయంత్రానికి 541 అడుగులకు చేరింది. 189.33 టీఎంసీలకు నీటి నిల్వ చేరింది. 122.72 టీఎంసీలు వస్తే సాగర్ జలాశయం నిండుతుంది. శ్రీశైలం జలాశయంలోకి గురువారం 1,88,745 క్యూసెక్కుల వరద ప్రవాహం వచ్చింది. శ్రీశైలం గేట్లు తెరిచి, విద్యుత్ ఉత్పత్తి ద్వారా 1,50,396 క్యూసెక్కుల నీటిని సాగర్‌కు విడుదల చేస్తున్నారు.



నాగార్జున సాగర్ జలాశయంకు జలకళ

## బర్లీ పొగాకు రైతులకు బాసట

◆ మంత్రి గొట్టిపాటి చొరవతో కొనుగోలు

మేదరమెట్ల జూలై 10 (ఆంధ్రజ్యోతి): పల్నాడు జిల్లా మూరుమూల ప్రాంతం నుంచి బర్లీ పొగాకు అమ్మేందుకు మేదరమెట్లకు వచ్చిన రైతులకు మంత్రి రవికుమార్ బాసటగా నిలిచారు. అచ్చంపేట మండలం చెరుకుంపాలేనికి చెందిన రైతులు 350 పొగాకు బేళ్లు తీసుకుని మేదరమెట్ల జీపీఐ కంపెనీ వద్దకు వచ్చారు. అయితే సదరు కంపెనీ ప్రతినిధులు కొన్ని బేళ్లు తక్కువ ధరకు కొనుగోలు చేసి మిగిలిన వాటిని తిరస్కరించారు. దీంతో రైతులు ఆందోళన చెందారు. ఈ క్రమంలో గురువారం మేదరమెట్ల పర్యటనలో ఉన్న మంత్రి రవికుమార్‌ను రైతులు కలిసి తమ గోడు వినిపించారు. స్పందించిన మంత్రి జీపీఐ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి కొనుగోళ్లకు ఒప్పించారు. దీంతో రైతులు మంత్రి రవికుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



జీపీఐ కంపెనీ ప్రతినిధులతో మాట్లాడుతున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

## 'బర్డ్'లో ఉచితంగా మోకీళ్ల మార్పిడి ఆపరేషన్లు!

● త్వరలో స్ర్కీనింగ్ వైద్య శిబిరాలు ● ఎంపిక చేసిన రోగులకు శస్త్రచికిత్సలు

● బర్డ్ ట్రస్ట్ బోర్డ్ మెంబర్ నన్నపనేని సదాశివరావు వెల్లడి

## వీడీఏ పాయింట్‌ల ఆధారంగా.. వేతనాలు పెంపు

● కలెక్టర్ జె.వెంకటమురళి

6

## ఆగస్టు 15 నాటికి మార్గదర్శకులను ఎంపిక చేయాలి

## ప్రాజెక్టులకు నిధులు


### రూ.6,399.95 కోట్లు మంజూరు

- నిధుల కేటాయింపునకు మంత్రి మండలి ఆమోదం
- పట్టాలెక్కనున్న వరికపూడిశెల, గోదావరి అనుసంధానం పనులు

ప్రకటనలు.. శంకుస్థాపనల హడావుడితో వైసీపీ పాలకులు సరిపెట్టిన సాగునీటి ప్రాజెక్టులకు కూటమి ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయించింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఐదేళ్లు అటకెక్కిన సాగునీటి ప్రాజెక్టుల పనులు ప్రస్తుతం పట్టాలెక్కనున్నాయి. ఉమ్మడి గుంటూరు జిల్లాలో కీలకమైన వరికపూడిశెల ఎత్తిపోతల పథకం, గోదావరి-పెన్నా నదుల అనుసంధానం ప్రాజెక్టులకు బుగ్గవాగు అభివృద్ధి పనులకు కలిపి మొత్తం రూ.6,399.95 కోట్లు కేటాయింపులకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. నీటి పథకాలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాజెక్టులు పనులు పూర్తి చేస్తే సాగు, తాగునీటి సమస్యలకు పరిష్కారం లభిస్తోంది.



నకరికల్లు వద్ద గోదావరి అనుసంధానం ప్రాజెక్టుకు 2018లో సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేసిన శిలాఫలకం



వరికపూడిశెల నిర్మించే ప్రదేశం

| ప్రాజెక్టు | నిధులు (రూ.కోట్లలో) |
|---|---|
| గోదావరి అనుసంధానం | 6,020.15 |
| వరికపూరిశెల | 340.26 |
| బుగ్గవాగు | 39.54 |

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

సాగునీటి కరువును శాశ్వతంగా జయించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో వైసీపీ ప్రభుత్వం నిలిపివేసిన ప్రాజెక్టుల పనులను పట్టాలెక్కించే దిశగా నిధులు మంజూరు చేసింది. గోదావరి - పెన్నా నదుల అనుసంధానంలో తొలి విడతలో చేపట్టే గోదావరి జలాలు సాగర్ కుడి కాల్వకు తరలించే ఎత్తిపోతలు, వరికపూడిశెల పథకాలకు నిధులు మంజూరు చేసింది. బుగ్గవాగు గేట్లు పునరుద్ధరణ పనులకు నిధులు కేటాయించింది. గోదావరి పెన్నా నదుల అనుసంధానంలో భాగంగా తొలిదశలో గోదావరి జలాలను సాగర్ కుడి కాల్వకు తరలించే పథకానికి 2018లో అప్పటి చంద్రబాబు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. పల్నాడు, బాపట్ల, గుంటూరు, ప్రకాశం జిల్లాల్లోని 9.61 లక్షల ఎకరాలకు సాగు నీరు అందించేలా ఈ పథకాన్ని రూపొందించింది. అమరావతి మండలం వైకుంఠపురం వద్ద కృష్ణానది నుంచి నీటిని అక్కడి నుంచి 66.59 కిలోమీటర్ల పొడవునా పైపులైన్ నిర్మించి సాగర్ కాల్వ 80వ మైలు వద్దకు గోదావరి నీటిని ఎత్తిపోతల ద్వారా (మిగతా 6లో)

## బల్లికురవ, సంతమాగులూరులో పునరుత్పాదక జోన్

### 1800 ఎకరాల భూమి అవసరం.. 2,500 మందికి ఉపాధి

### ఎకరం భూమి రూ.18 లక్షలకు కొనుగోలు : కలెక్టర్ వెంకటమురళి

బాపట్ల, జూలై 10 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని అద్దంకి నియోజకవర్గం బల్లికురవ, సంతమాగులూరు మండలాల పరిధిలో పునరుత్పాదక(రెన్యువబుల్ ఎనర్జీ మ్యాన్‌ఫ్యాక్చరింగ్) జోన్ స్థాపనకు ప్రభుత్వం ఆమోదించిందని కలెక్టర్ వెంకటమురళి తెలిపారు. కలెక్టరేట్‌లో గురువారం జరిగిన జిల్లాస్థాయి కమిటీ సమావేశంలో ఆయన ప్రసంగించారు. పునరుత్పాదక పరిశ్రమల ఏర్పాటుకు కందూరు, మామిళ్ళపల్లి, మక్కెనవారిపాలెం, గుడిపాడు గ్రామాల పరిధిలో 1800 ఎకరాల భూమి కొనుగోలుకు నిర్ణయించినట్లు తెలిపారు. ఇందుకు ఎకరానికి రూ.18 లక్షల ధర నిర్ధారించినట్లు తెలిపారు. జోన్ ఏర్పాటుతో ఆ ప్రాంతమంతా పారిశ్రామిక కారిడార్‌గా అభివృద్ధి చెందుతుందన్నారు. 2,500 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. స్థానిక కుటుంబాల్లో అర్హత కలిగిన వారికి ఉద్యోగ నియామకాల్లో ప్రాధాన్యం ఇస్తామన్నారు. భూమి ఇవ్వకపోతే ఇతరప్రాంతాలకు పరిశ్రమలు తరలి వెళ్లే అవకాశం ఉందని రైతులు దీనిని గుర్తించి సహకరించాలన్నారు. భూములు ఇచ్చేందుకు అంగీకరించిన కలెక్టర్ రైతులను అభినందించారు. ఈ కార్యక్రమంలో చీరాల ఆర్డీవో చంద్రశేఖర్, ఉపకలెక్టర్ లవన్న, బల్లికురవ, సంతమాగులూరు తహసీల్దార్లు ఎం.రవి నాయక్, కె.రవిబాబు, రెన్యువబుల్ ఎనర్జీ మ్యాన్ ఫ్యాక్చరింగ్‌జోన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శివశంకర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటమురళి

# ప్రాజెక్టులకు నిధులు

(5వ పేజీ తరువాయి)



దెబ్బతిన్న బుగ్గవాగు రిజర్వాయర్ గేట్లు

తరలించేందుకు పథకాన్ని రూపొందించారు. రూ.1,016 కోట్ల వ్యయం కాగల పనులు గతంలోనే పూర్తి అయ్యాయి. వైసీపీ అధికారంలో వచ్చాక ఈ పనులను పూర్తిగా నిలిపి వేసింది. ఈ క్రమంలో గోదావరి-బనకచర్ల అనుసంధానం చేసేందుకు ప్రణాళికను కూటమి ప్రభుత్వం విడుదల చేసింది. విడతల వారీగా నదుల అనుసంధానం పూర్తి చేయాలని నిర్ణయించి జలహారతి అని నామకరణం చేసింది. తొలిదశలో గోదావరి జలాలు 73 టీఎంసీలను జవహర్ కుడి కాల్వ ఆయకట్టు మళ్లించి 9.61 లక్షల ఎకరాలకు నీరు అందించాలన్నది ప్రధాన ఉద్దేశం. ఇందుకు సంబంధించి సుమారు 466 ఎకరాలు భూసేకరణ త్వరలోనే ప్రారంభం కానున్నది. పథకం పూర్తయితే సాగర్ ఆయకట్టులో సాగు చిత్రం పూర్తిగా మారుతుంది.

### వరికపూడిశెల కలకు ప్రాధాన్యం..

పల్నాడు జిల్లా పరిధిలోని మాచర్ల, వినుకొండ నియోజకవర్గాల ప్రజలకు అత్యంత ప్రాధాన్యం కలిగిన వరికపూడిశెల ప్రాజెక్టును పట్టాలెక్కించేందుకు రూ.340.26 కోట్లు మంజూరు చేసింది. అధికారంలోకి వచ్చాక మూడేళ్లలో వరికపూడిశెల నిర్మిస్తామని యువగళం పాదయాత్రలో లోకేశ్ హామీ ఇచ్చారు. అన్నట్లుగానే మొదటి దశలో వెల్దుర్తి మండలంలోని 24,900 ఎకరాలకు సాగునీరు అందించే పనులకు నిధులు కేటాయించారు. ప్రాజెక్టు అనుమతులు కేంద్ర ప్రభుత్వం నుంచి లభించడంతో త్వరలోనే పనులు చేపట్టేందుకు ప్రభుత్వం సమాయత్త మవుతోంది.

### బుగ్గవాగు అభివృద్ధికి నిధులు

సాగర్ కుడి కాల్వలోని బుగ్గవాగు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ గేట్లు పునరుద్ధరణ, మరమ్మతులకు రూ.39.54 కోట్లు కేటాయించింది. బుగ్గవాగు సామర్థ్యం పెంచాలని దశాబ్దాలుగా జిల్లావాసులు కోరుతున్నారు. నాడు టీడీపీ ప్రభుత్వం బుగ్గవాగు అభివృద్ధికి రూ.202 కోట్లు మంజూరు చేయగా ఆ పనులు నిలిపివేసిన వైసీపీ పాలకులు బుగ్గవాగు సామర్థ్యాన్ని 7 టీఎంసీలకు పెంచుతామని చతికిల పడ్డారు.

# మదినిండుగా.. బడి పండుగ

(5వ పేజీ తరువాయి)

వార్డు సభ్యుల వరకు ప్రజాప్రతినిధులు, కలెక్టర్ సహా అన్ని స్థాయిల అధికారులు ఈ కార్యక్రమాల్లో భాగస్వాములయ్యారు. నాణ్యమైన విద్య, పథకాల అమలులో పారదర్శకత, అభివృద్ధి పనుల వేగవంతంపై నిర్ణయాలు తీసుకున్నారు. తరగతుల నిర్వహణ, విద్యార్థుల హాజరు, అభ్యాసన సామర్థ్యాలు తదితర అంశాలపై చర్చించి తీర్మానాలు చేశారు. విద్యార్థుల ప్రోగ్రెస్ కార్డులను తల్లిదండ్రులకు పంపిణీ చేశారు. తల్లిదండ్రులను సమావేశ పరిచి వారితో తాడాట, కుర్చీలాటలు నిర్వహించగా వారంతా కలిసికట్టుగా పాల్గొన్నారు. ముగ్గుల పోటీ, టగ్ ఆఫ్ వార్‌లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. తల్లిదండ్రులు, అధ్యాపకుల మధ్య సత్సంబంధాలు పెంపొందించి విద్యార్థులను తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రజాప్రతినిధులు, అధికారులు వెల్లడించారు. కార్యక్రమం చివర్లో విద్యార్థులతో కలసి తల్లిదండ్రులు, అతిథులు భోజనం చేశారు.

# విద్యా వ్యవస్థ బలోపేతానికి లోకేశ్ కృషి

➡ మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్‌లో మంత్రి అనగాని

రేపల్లె, జూలై 10(ఆంధ్రజ్యోతి): గత ప్రభుత్వం నిర్లక్ష్య విధానాల వల్ల బలహీనపడిన విద్యా వ్యవస్థను బలోపేతం చేయడం కోసం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అహర్నిశలు కృషి చేస్తున్నారని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని 3వ వార్డు మున్సిపల్ ఉన్నత పాఠశాలలో జరిగిన మెగా పేరేంట్స్, టీచర్స్ మీటింగ్‌లో మంత్రి పాల్గొని, ప్రసంగించారు. దేశంలోనే తొలిసారిగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, దాతలను ఒకే వేదికపై ఆత్మీయంగా కలిసేలా చేసిన పేరేంట్స్ టీచర్స్ మీటింగ్ రాష్ట్ర విద్యా వ్యవస్థలో కొత్త ఒరవడి సృష్టించిందన్నారు. ఈ సమావేశాల్లో 74,96,228 మంది విద్యార్థులు 1,49,92,456 మంది తల్లిదండ్రులు, 3,32,770 మంది టీచర్లు పాల్గొన్నారని తెలిపారు. భారతదేశంలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు ఒకే సమయంలో పీటీఎం 2.ఓ నిర్వహించడం విద్యా రంగంలోనే చారిత్రక మైలురాయిని పేర్కొన్నారు.




విద్యార్థులతో మంత్రి అనగాని సత్యప్రసాద్

గత ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ కూడా జరపలేదని, ఉపాధ్యాయులకు ఒక నెల జీతం కూడా సరైన సమయంలో వైసీపీ ప్రభుత్వంలో ఇచ్చిన దాఖలాలు లేవని మంత్రి దుయ్యబట్టారు. కానీ కూటమి ప్రభుత్వం మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయుల పోస్టుల భర్తీకి విజయవంతంగా పరీక్షలు పూర్తి చేసిందన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా పిల్లలకు పోషక విలువలు, రుచి సుచి కలిగిన ఆహారాన్ని అందిస్తున్నామన్నారు. నాణ్యమైన విద్యను అందించేందు ఒకే క్లాసుకు ఒకే టీచర్ విధానంలో 9,600 మోడల్ ప్రైమరీ స్కూల్స్‌ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. పురపాలక సంఘంలో తాగునీటి సమస్య నెలకొందని, 15 రోజుల్లో ఆర్‌వో ప్లాంట్‌ను ఏర్పాటు చేసి విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అనంతరం క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థులతో కలిసి అనగాని మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష అభియాన్ అడిషనల్ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ నాగిరెడ్డి, ఆర్డీఓ రామలక్ష్మి, కృష్ణాపశ్చిమ డెల్టా ప్రాజెక్టు చైర్మన్ పంతాని మురళీధరరావు, రాష్ట్ర కార్యదర్శి గూడపాటిశ్రీనివాసరావు, చైర్‌పర్సన్ కట్టా మంగా, తహసీల్దారు మోర్ల శ్రీనివాసరావు, మున్సిపల్ కమీషనర్ కె.సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు సీపీడీసీఎల్ సీఎండీ పుల్లారెడ్డి పర్యటన

● విద్యుత్ భవన్‌లో సమీక్ష సమావేశం

గుంటూరు, జూలై 10(ఆంధ్రజ్యోతి): సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ (సీఎండీ) పి.పుల్లారెడ్డి, టెక్నికల్ డైరెక్టర్ ఆవుల మురళీకృష్ణ యాదవ్ శుక్రవారం జిల్లా కేంద్రం గుంటూరులో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా సంగడిగుంటలోనున్న విద్యుత్ భవన్‌లో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. జిల్లాలో రెవెన్యూ బకాయితో పాటు వ్యవసాయ కనెక్షన్‌లు, స్మార్ట్ మీటర్ల ఏర్పాటు, ఆర్‌డీఎస్ఎస్ పథకం పనుల పురోగతి, పీఎం సూర్య ఘర్ పథకం వంటి వివిధ అంశాలపై సమీక్షించనున్నట్లు పేర్కొన్నారు. సీఎండీ క్షేత్ర స్థాయిలో డివిజనల్, సెక్షన్ కార్యాలయాలను కూడా సందర్శించనున్నట్లు తెలిపారు.

## చదువు, అభివృద్ధి సంతోష ప్రక్రియ

➡ డాక్టర్ లావు రత్తయ్య

గుంటూరు ( విద్య) జూలై 10 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల్లో చదువు, అభివృద్ధి సంతోషంగా జరగాల్సిన ప్రక్రియని విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య పేర్కొన్నారు. వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో గురువారం నుంచి బీటెక్ మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి తమ సంస్థలు కృషి చేస్తాయని, చదువుతోపాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్




మాట్లాడుతున్న డాక్టర్ లావు రత్తయ్య

పి.నాగభూషణ్, సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి, రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, తల్లిదండ్రులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ రుణాల మంజూరులో జాప్యం వద్దు

● డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు

గుంటూరు, జూలై 10(ఆంధ్రజ్యోతి): ప్రస్తుతం ఖరీఫ్ సాగు ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు రుణాల మంజూరులో ఎక్కడా జాప్యం చేయొద్దని జిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు బ్రాంచ్ మేనేజర్లకు సూచించారు. గుంటూరు బ్రాడీపేటలోని ఎన్టీఆర్ సహకార భవన్‌లో గురువారం జిల్లాలోని 42 బ్రాంచ్‌ల మేనేజర్లు, అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రాంచ్‌ల వారీగా రుణాలు, డిపాజిట్‌లు, బకాయిల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా రైతులకు రుణ మంజూరులో ఎటువంటి పొరపాట్లకు తావివ్వకూడదన్నారు. పక్కాగా నిబంధనలు పాటించాల్సిందేనని స్పష్టం చేశారు. అలానే రుణాల రికవరీపై అధికారులు ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. పంట రుణాలతో పాటు ఇతర రుణాలను



సమీక్షిస్తున్న చైర్మన్ మల్లికార్జునరావు, సీఈవో అజయ్ కిషోర్

మంజూరు చేయాలని, డిపాజిట్‌లు పెంచి బ్యాంకు అభివృద్ధికి సమష్టి కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు. బ్యాంకు సీఈవో సీహెచ్ అజయ్‌కిషోర్, జీఎంలు కృష్ణవేణి, వీవీఎస్ ఫణికుమార్, కె.మాధవి తదితరులున్నారు.

# 'బర్డ్'లో ఉచితంగా మోకీళ్ల మార్పిడి ఆపరేషన్లు!

● జిల్లాలో త్వరలో స్క్రీనింగ్ వైద్య శిబిరాలు

● ఎంపిక చేసిన రోగులకు శస్త్రచికిత్సలు

● బర్డ్ ట్రస్ట్ బోర్డ్ మెంబర్ నన్నపనేని సదాశివరావు వెల్లడి

గుంటూరు మెడికల్, జూలై 10 (ఆంధ్రజ్యోతి): మోకీళ్ల మార్పిడి ఆపరేషన్లు చేయించుకోవాలని భావించే పేద రోగులకు శుభవార్త. ఖరీదైన మోకీళ్ల మార్పిడి ఆపరేషన్‌లను ఉచితంగా చేసేందుకు తిరుపతికి చెందిన ప్రఖ్యాత ఆసుపత్రి "బాలాజీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సర్జరీ, రీసెర్చ్ అండ్ రీహ్యాబిలిటేషన్ ఫర్ ది డిజేబుల్డ్" (బర్డ్) ఏర్పాట్లు చేస్తోంది. ఇందు కోసం జిల్లాలో ప్రత్యేక స్క్రీనింగ్ వైద్య శిబిరాలను త్వరలో నిర్వహించనున్నారు. ఈ స్క్రీనింగ్ క్యాంపుల్లో గ్రేడ్-4 ఆర్థ్రైటిస్‌తో బాధపడే రోగులను గుర్తించి వారికి బర్డ్‌లో ఉచితంగా మోకీళ్ల మార్పిడి ఆపరేషన్లకు ఎంపిక చేస్తారు. ఈ మేరకు జిల్లాలో వైద్య శిబిరాల నిర్వహణకు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు బర్డ్ ట్రస్ట్ బోర్డ్ సభ్యుడు నన్నపనేని సదాశివరావు తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) బోర్డ్ మెంబర్‌గా వ్యవహరిస్తున్న ఆయనను, రెండు రోజుల కిందట బర్డ్ ట్రస్ట్ బోర్డ్ మెంబర్‌గా టీటీడీ దేవస్థానం నియమించింది. బర్డ్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీలో ముగ్గురు సభ్యులు ఉంటారు. ఇప్పటికే డాక్టర్ ఆదిత్ దేశాయ్, తమ్మిశెట్టి జాన కీదేవి సభ్యులుగా ఉండగా, మూడో సభ్యుడుగా గుంటూరు జిల్లాకు చెందిన నాట్కో ఫార్మా వైస్ ప్రెసిడెంట్ (కార్పోరేట్ వ్యవహారాలు) నన్నపనేని సదాశివరావును నియమించారు. కీలకమైన ఈ పదవిని చేపట్టిన సదాశివరావును పలువురు అభినందించారు. 300 పడకలతో ఆర్థోపెడిక్



నన్నపనేని సదాశివరావు

స్పెషాలిటీ హాస్పిటల్‌గా విశిష్టమైన సేవలు అందిస్తున్న బర్డ్ దివ్యాంగులకు కాలిపర్స్‌ను అందజేస్తోంది. మోకీళ్ల మార్పిడితో పాటు పలు రకాల ఆర్థోపెడిక్ సర్జరీలను నిర్వహిస్తోంది. బోర్డ్ ఆఫ్ ట్రస్టీ మెంబర్‌గా ఎంపికైన సదాశివరావు గురువారం ఫోన్ ద్వారా ఆంధ్రజ్యోతితో మాట్లాడారు. మోకీళ్ల అరిగి రూ.లక్షలు ఖరీదైన నీ రీప్లేస్‌మెంట్ ఆపరేషన్ చేయించుకోలేని పేద రోగులకు ఉచితంగా ఈ ఆపరేషన్లు చేయిస్తామని ప్రకటించారు. బర్డ్‌లో అంతర్జాతీయ నాణ్యత ప్రమాణాలతో పది ఆపరే షన్ థియేటర్లు అందుబాటులో ఉన్నట్లు ఆయన వెల్లడించారు.

### అనంతవరం ఆలయ అభివృద్ధికి రూ.10 కోట్లు

రాజధాని గ్రామం అనంతరం కొండపై శ్రీదేవి భూదేవి సమేత మీసాల వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి తిరుమల తిరుపతి దేవస్థానం రూ.10 కోట్లు కేటాయించడంలో బోర్డు సభ్యుడు సదాశివరావు కీలక పాత్ర పోషించారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఈ ఆలయాన్ని టీటీడీ దత్తత తీసుకుంది. సదాశివరావు ఆలయాన్ని సందర్శించిన నేపథ్యంలో రైతులు ఆలయ అభివృద్ధి గురించి ఆయన వినతి పత్రం అందజేశారు. మేలో జరిగిన టీటీడీ బోర్డు మీటింగ్‌లో ఆయన ఈ అంశాన్ని ప్రస్తావించారు. చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో శ్యామలరావు నిధులు మంజూరు చేస్తూ తీర్మానం చేశారు. ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసి వైభవంగా తీర్చిదిద్దేందుకు నిధులు కేటాయించారు.

## అంతర్రాష్ట్ర చైన్ స్నాచర్ అరెస్ట్

● 96 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం



వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ జగదీష్

గురజాలటౌన్, జూలై 10 (ఆంధ్రజ్యోతి): అంతర్రాష్ట్ర చైన్ స్నాచర్‌ను అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ జగదీష్ తెలిపారు. గురువారం పట్టణంలోని తన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి, వివరాలు వెల్లడించారు. మే 3న రెంటచింతల మండలం మంచికల్లుకు చెందిన బొల్లెద్దుల కోటేశ్వరరావును పట్టణంలోని జాతీయ రహదారి పక్కనున్న జగనన్న కాలనీలో ఓ వ్యక్తి బెదిరించి బంగారం గొలుసు అపహరించాడు. కోటేశ్వరరావు గురజాల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు విచారణ చేపట్టారు. బర్మావత్ నాగరాజు అనే వ్యక్తిని గురువారం పట్టణ పోలీసులు పులిపాడు అడ్డరోడ్డు వద్ద అదుపులోకి తీసుకుని విచారించారు. తెలంగాణలోని సూర్యాపేట జిల్లా, కోదాడ మండలం బాలాజీ నగర్ తండాకు చెందిన నాగరాజు డీజే ఆపరేటర్‌గా పని చేస్తున్నాడు. ఆన్‌లైన్ బెట్టింగ్, మద్యం వంటి చెడు వ్యసనాలకు బానిసై.. డబ్బులు కోసం చైన్ స్నాచింగ్‌కు పాల్పడుతున్నాడు. రెక్కీ నిర్వహించి.. బైకుపై మహిళలు, పురుషుల మెడలోని బంగారు ఆభరణాలు దొంగిలించి పారిపోతుంటాడు. తెలంగాణతోపాటు గుంటూరు, పల్నాడు జిల్లాల్లో నాగరాజుపై కేసులు ఉన్నట్లు డీ ఎస్పీ జగదీష్ తెలిపారు. నాగరాజు నుంచి సుమారు రూ.10 లక్షల విలువైన 96 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారని తెలిపారు.

### నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.50 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

### బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

| | |
|---|---|
| బ్రాయిలర్ బర్డ్ (కిలో) | 104, 112, 123 |
| చికెన్ విత్ స్కిన్(కిలో) | 200.00 |
| చికెన్ స్కిన్ లెస్(కిలో) | 210.00 |

## అంబటి మురళిపై కేసు నమోదు

పొన్నూరుటౌన్, జులై10(ఆంధ్రజ్యోతి): పొన్నూరు నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి అంబటి మురళీకృష్ణపై అర్బన్ పోలీసులు బుధవారం కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు. పోలీసుల కథనం ప్రకారం.. స్థానిక ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్‌పై అసత్య ప్రచారాలు సాగిస్తూ సమాజంలో అంబటి విద్వేషాలు రగిలిస్తున్నారని టీడీపీ పట్టణ అధ్యక్షుడు పఠాన్ అహ్మద్ ఖాన్ అర్బన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే నరేంద్రకుమార్ వీడియోలను మార్ఫింగ్ చేసి.. దుష్ప్రచారం చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రత్యర్థులను భూస్థాపితం చేస్తానని.. ఎమ్మెల్యే అన్నట్లుగా ప్రచారం చేస్తూ.. కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. మన్నవ గ్రామానికి సంబంధించి ఇద్దరి మధ్య జరిగిన గొడవను రాజకీయ దాడులకు ప్రేరేపించే విధంగా వ్యవహరించడంతోపాటు.. ఈ దాడులకు ఎమ్మెల్యే నరేంద్ర కుమార్‌కు సంబంధం ఉందని పలుమార్లు అంబటి మురళీకృష్ణ ప్రచారం చేయడంతో.. తమ మనోభావాలు దెబ్బతిన్నాయని అహ్మద్ ఖాన్ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు మేరకు అర్బన్ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించినట్లు సీఐ వీరనాయక్ గురువారం తెలిపారు.

## 44,205 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, జూలై 10 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు గురువారం 41,480 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా ముందురోజు నిల్వ ఉన్న వాటితో కలిపి 44,205 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఏ చంద్రిక తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 7,114 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

| వెరైటీ | కనిష్ఠధర | గరిష్ఠధర |
|---|---|---|
| **నాన్ ఏసీ కామన్ వెరైటీ** | | |
| 334 | 9500 | 12800 |
| నెంబరు. 5 | 10000 | 13300 |
| 273 | ---- | ----- |
| 341 | 10000 | 13400 |
| 4884 | ---- | --- |
| సూపర్ 10 | ---- | ---- |
| **నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ** | | |
| తేజ | 10000 | 13500 |
| షార్క్-1 | --- | --- |
| బ్యాడిగి | 10000 | 12600 |
| దేవనూరు డీలక్స్ | 10000 | 12400 |

| వెరైటీ | కనిష్ఠధర | గరిష్ఠధర |
|---|---|---|
| ఆర్మూరు | 9700 | 11200 |
| **ఏసీ కామన్ వెరైటీ** | | |
| 334 | 9500 | 12700 |
| నెంబరు. 5 | 10000 | 13400 |
| 273 | --- | ---- |
| 341 | 10000 | 13500 |
| 4884 | ---- | ---- |
| **ఏసీ స్పెషల్ వెరైటీ** | | |
| తేజ | 10000 | 13400 |
| బ్యాడిగి | 10000 | 12500 |
| దేవనూరు డీలక్స్ | ---- | ---- |
| తాలుకాయలు | 4800 | 7000 |

వీడీఏ పాయింట్‌ల ఆధారంగా..

# వేతనాలు పెంపు

● కలెక్టర్ జె.వెంకటమురళి

బాపట్ల, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ శాఖల్లోని వివిధ విభాగాలలో పనిచేస్తున్న ఎన్ఎంఆర్‌ల రోజువారి వేతనాలను వీడీఏ పాయింట్‌ల ఆధారంగా పెంచినట్లు కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. వినియోగదారుల ధరల సూచిక సంఖ్య పెరుగుదల మేరకు 2025-26 సంవత్సరానికి వివిధ శాఖల్లో పనిచేస్తున్న ఎన్ఎంఆర్‌ల రోజువారి వేతనాలను సవరించినట్లు తెలిపారు. వివిధ విభాగాల్లో అత్యంత నైపుణ్యం గలవారికి రోజువారి వేతనం గత సంవత్సరం రూ.900లు చెల్లిస్తుండగా ఈ ఏడాది వీడీఏ పాయింట్‌లు ఆధారంగా రూ.937గా నిర్ధారించినట్లు చెప్పారు. నైపుణ్యం గలవారికి రూ.850 నుంచి రూ.885, సెమీ స్కిల్డ్‌కు రూ.750 నుంచి 781, నైపుణ్యంలేని ఎన్ఎంఆర్‌లకు రూ.650 నుంచి రూ.677 రోజువారి వేతనాలను నిర్ణయించినట్లు కలెక్టర్ వివరించారు. ఈ వేతనాలు ఈ ఆర్థిక సంవత్సరం వర్తిస్తాయని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ వెంకట శివప్రసాద్, కమిటీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



సీఎస్ కె.విజయానంద్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ జె.వెంకటమురళి

### ఆగస్టు 15 నాటికి మార్గదర్శకులను ఎంపిక చేయాలి

బాపట్ల, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో ఆగస్టు 15వ తేదీ నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలను దత్తత తీసుకునే విధంగా మార్గదర్శకులను ఎంపిక చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. గురువారం సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్‌లతో పీ4, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై, అలాగే ఐవీఆర్ఎస్ కాల్స్‌లో వచ్చిన ఫిర్యాదులు, సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలు, సీజనల్ వ్యాధులు తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, పలు సూచనలు చేశారు. పీ-4 కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారన్నారు. రాష్ట్రంలో పేదలందరికీ ఈ కార్యక్రమం ద్వారా సంక్షేమ పథకాలు అందించడానికి చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. పెన్షన్‌ల పంపిణీలో అవకతవకలకు పాల్పడిన, అలాగే దురుసుగా ప్రవర్తించిన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా గ్రామాలు, పట్టణాల్లో పారిశుధ్య కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టాలని సీఎస్ సూచించారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థుల వసతి గృహాల్లో మౌలిక వసతులు కల్పించడానికి చర్యలు తీసుకోవాలని, మరుగుదొడ్లు నిర్మించాలని సూచించారు. బాపట్ల జిల్లా నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ జె.వెంకటమురళి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో శానిటరీ కాంప్లెక్స్‌లు మంజూరు చేయాలని సీఎస్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, డీఎం అండ్ హెచ్‌వో డాక్టర్ విజయమ్మ, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ అనంతరాజు, ఐసీడీఎస్ పీడీ రాధామాధవి పాల్గొన్నారు.

## టీఎస్ చానల్ నుంచి సాగునీరు విడుదల

చుండూరు (వేమూరు), జూలై 10 (ఆంధ్రజ్యోతి): చుండూరు మండలంలో జాగర్లమూడి డిస్ట్రిబ్యూటరీ కమిటీ కింద ఉన్న టీఎస్ చానల్ నుంచి గురువారం బీసీ చైర్మన్ తమ్మా శివారెడ్డి సాగునీటిని విడుదల చేశారు. కృష్ణా పశ్చిమ డెల్టా నుంచి విడుదలైన నీటిని ఈ ఛానల్ ద్వారా విడుదల చేయడం వల్ల 37 కి.మీ పరిధిలో ఉన్న 37 వేల ఎకరాల సాగుకు అందిస్తారన్నారు. కార్యక్రమంలో ఏఈఈ రవీంద్ర, రైతులు పాల్గొన్నారు.

### విద్యుత్ చౌర్యానికి పాల్పడితే చర్యలు

● ఎస్ఈ జి.ఆంజనేయులు

బాపట్ల, జూలై 10(ఆంధ్రజ్యోతి): విద్యుత్ చౌర్యానికి పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని విద్యుత్ ఎస్ఈ జి.ఆంజనేయులు హెచ్చరించారు. పట్టణంలో విద్యుత్ అధికారులు 54 బృందాలుగా ఏర్పడి గురువారం విస్తృత దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో మొత్తం 3517 సర్వీస్‌లు తనిఖీ చేసి అందులో విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న 13మందికి రూ.65వేలు, అనుమతికి మించి లోడ్‌వాడుతున్న 138మందికి రూ.5,26,600 అపరాధ రుసుం విధించారు. ఇచ్చిన కేటగిరిలో కాకుండా వేరొక కేటగిరిలో వాడుతున్న 18మందికి లక్షా34వేల రూపాయలు అపరాధ రుసుం విధించారు. అనంతరం సిబ్బందితో సమీక్ష నిర్వహించి నిరంతర విద్యుత్ సరఫరాకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఈఈ జి.భాస్కర్‌రావు, విజిలెన్స్ ఈఈ మన్నెం భాస్కరరావు, విజిలెన్స్ డీఈ వియశ్రీనివాస్, బాపట్ల డీఈ తోటకూర శ్రీనివాసరావు, పొన్నూరు డీఈ వెంకటేశ్వరరావు, బాపట్ల ఏఏవో రామసురేష్, బాపట్ల డివిజన్ ఏఈలు, సిబ్బంది పాల్గొన్నారు.

### ఆర్యవైశ్య సంఘ నాయకుడు మధుసూదనరావు మృతి

● ఎమ్మెల్యే ఆనందబాబు నివాళి



రాధామధుసూదన రావు (ఫైల్‌ఫొటో)

వేమూరు, జూలై 10 (ఆంధ్రజ్యోతి): బాపట్ల జిల్లా ఆర్యవైశ్య సంఘం కౌన్సిల్ సభ్యులు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కలవ వెంకటరాధా మదుసూదనరావు(51) బుధవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. ఆయనకు భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. మదుసూదనరావు మృతి వార్త విన్న ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు గురువారం భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబసభ్యులకు సానుభూతిని తెలిపారు. టీడీపీ నేతలు జొన్నలగడ్డ విజయబాబు, షేక్ హనీఫ్, యోబు, జయప్రకాష్, వేల్పుల రవి, పల్లా వాసుదేవ నాయుడు, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు, మండల సంఘ నాయకులు బొలిశెట్టి ప్రభాకరరావు, పెరుమాళ్ల వెంకటసుబ్బయ్య, గాంధీ, గణేష్, మస్తాన్‌రావు, గోనుగుంట్ల మురళి తదితరులు భౌతికకాయం సందర్శించి నివాళులర్పించారు.

### నేడు ఈపూరులో 'సుపరిపాలనలో తొలిఅడుగు'

కొల్లూరు, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని మండలంలోని ఈపూరులో నిర్వహిస్తున్నట్లు టీడీపీ మండల అధ్యక్షుడు మైనేని మురళీకృష్ణ గురువారం పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు నిర్వహించే కార్యక్రమంలో ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు పాల్గొంటారని, నాయకులు, కార్యకర్తలు విశేషంగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

### పథకాలపై అవగాహన కలిగి ఉండాలి

● డీఎల్‌డీవో సీహెచ్ విజయలక్ష్మీ

కర్లపాలెం, జూలై 10 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు జరుపుతున్న పీ4 బంగారు కుటుంబాలు, పీఎం సూర్యఘర్ తదితర పథకాల అమలను పక్కాగా నిర్వహించాలని అధికారులందరు పూర్తి స్థాయిలో అవగాహన కలిగియుండాలని డీఎల్‌డీవో విజయలక్ష్మీ అన్నారు. కర్లపాలెం మండలపరిషత్ కార్యాలయంలో మూడు మండలాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీడీ సువార్తమ్మ, ఎంపీడీవోలు అద్దూరి శ్రీనివాసరావు, బాబురావు, ఏలీషా, పంచాయతీ కార్యదర్శులు, ఏపీఎంలు, ఏఈలు, మండలస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### తల్లిదండ్రులు బడివైపు చూడాలి

● హెచ్‌ఎం వెంకటశివబాబు

పిట్టలవానిపాలెం, జూలై 10 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థుల తల్లిదండ్రులు ప్రతినెలలో ఒకసారి బడివైపు చూడాలని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్ వెంకటశివబాబు అన్నారు. ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్స్ టీచర్ సమావేశం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు శివబాబు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న మౌలిక సదుపాయాల గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. మండలంలోని ప్రభుత్వ, ప్రాథమిక, ప్రాథమికోన్నత, మోడల్ పాఠశాలలు, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థులకు ఈ సదుపాయాలు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల విద్యాకమిటీ ఛైర్మన్‌లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

### నాణ్యమైన విద్యను అందించాలి

నగరం, జూలై 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని 89 ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం ఈ సమావేశాలు జరిగాయని ఎంఈవో-2 రామాంజనేయులు చెప్పారు. ఈ తరహా కార్యక్రమాల ద్వారా విద్యార్థుల పరిస్థితులపై తల్లిదండ్రులకు అవగాహన ఏర్పడుతూ ఉపాధ్యాయులతో కలిసి పిల్లల భవిష్యత్తు మెరుగుపడేందుకు తగిన చర్యలు తీసుకునే అవకాశం లభిస్తుందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని రామాంజనేయులు పేర్కొన్నారు.

## విద్యాప్రమాణాలు పెంచడమే లక్ష్యం : ఎమ్మెల్యే నరేంద్రవర్మ



విద్యార్థినులు, తల్లిదండ్రులకు మొక్కలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వేగేశన

బాపట్ల, జూలై 10 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో విద్యాప్రమాణాలు పెంచడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌లు విశేష కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ తెలిపారు. పట్టణంలోని సూర్యలంక రోడ్డులో గల సరస్వతీ మెమోరియల్ ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో గురువారం మెగాపేరెంట్ అండ్ టీచర్స్ సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి అక్కడ జరిగిన సభలో మాట్లాడుతూ పేదరికం నుంచి బయటకు తెచ్చే ఒకే ఒక్క ఆయుధం విద్య అని తెలిపారు. కూటమి ప్రభుత్వం మోడల్ ప్రాథమిక పాఠశాలలను ఏర్పాటు చేయటం ద్వారా తరగతికి ఒక ఉపాధ్యాయుడు అనేటువంటి విధానం ద్వారా ప్రాథమిక విద్యను మరింత బలోపేతం చేస్తుందన్నారు. పాఠశాలల నుంచి ఇంటికొచ్చిన తర్వాత విద్యార్థుల బాధ్యతను తల్లిదండ్రులు తీసుకోవాలన్నారు. పిల్లలకు పాఠశాలలో ఏమి పాఠాలు చెప్పారు. హోమ్ వర్క్ చేశారా లేదా అనేది గమనించాలన్నారు. చిన్నచిన్న విషయాలకు విద్యార్థులు కుంగిపోకూడదన్నారు. ఎన్నికష్టాలు వచ్చిన జీవితంలో లక్ష్యసాధనతో ముందుకు సాగాలని కోరారు. అనంతరం ప్రధానీ మోదీ అమ్మపేరుతో ఒక మొక్క నాటాలి ద్వారా విద్యార్థులకు, తల్లిదండ్రులకు మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఈవోలు ఎస్ నిరంజన్, డి.ప్రసాదరావు, జనసేన సమన్వయకర్త నామన వెంకటశివన్నారాయణ, పట్టణ టీడీపీ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, పాఠశాల హెచ్‌ఎం వరకుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

### కూటమితోనే అభివృద్ధి, సంక్షేమం

అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ స్పష్టం చేశారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని గురువారం పట్టణంలోని 23వవార్డులో నిర్వహించారు. ఇంటింటా తిరుగుతూ కరపత్రాలు పంచారు. వార్డులో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో పార్టీ నేతలు గొలపల శ్రీనివాసరావు, కళ్ళం హరినాధరెడ్డి, వల్లభరెడ్డి ధర్మేంద్రరెడ్డి, కూచిపూడి శ్యామ్‌సుందర్, పల్లం సరోజనీ, కూచిపూడి రూస్సీరాణి, శీలం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

### టీబీ ఇంటెన్సిఫైడ్ క్యాంపెయిన్ పోస్టర్ ఆవిష్కరణ

టీబీ ఇంటెన్సిఫైడ్ క్యాంపెయిన్ పోస్టర్‌ను ఎమ్మెల్యే నరేంద్రవర్మ వైద్యసిబ్బందితో కలిసి గురువారం ఆవిష్కరించారు. జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా దీనిని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్రప్రభుత్వం టీబీ రహిత దేశంగా చేయాలనే సంకల్పంతో ఉచిత చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. వ్యాధిగ్రస్తులు చికిత్స సమయంలో పనిచేసుకోలేక ఆర్థికంగా ఇబ్బంది పడకుండా ప్రభుత్వం 6నెలలు పాటు 6వేల రూపాయలు బ్యాంక్ ఖాతాకు జమ చేస్తారన్నారు. కార్యక్రమంలో నేషనల్ టీబీ ఎలిమినేషన్ ప్రోగ్రామ్ సిబ్బంది పాల్గొన్నారు.

## తొలగించిన స్థానంలోనే విగ్రహం ఏర్పాటు చేయాలి

● మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి ● ఘనంగా కోన ప్రభాకరరావు జయంతి వేడుకలు



పాతబస్టాండ్‌లో మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి

బాపట్ల, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : రోడ్డు విస్తరణ సమయంలో పాతబస్టాండ్ కూడలిలో ఉన్న మాజీ గవర్నర్ కోన ప్రభాకరరావు విగ్రహాన్ని తొలగించారని తిరిగి అదేస్థానంలో ఏర్పాటు చేయాలని మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి డిమాండ్ చేశారు. కోన ప్రభాకరరావు జయంతి సందర్భంగా గురువారం ఆయన విగ్రహం తిరిగి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ రథం బజారులోని వైసీపీ కార్యాలయం దగ్గర నుంచి పార్టీ శ్రేణులతో ర్యాలీ నిర్వహించారు. గడియార స్తంభం మీదగా పాతబస్టాండ్ చేరుకొని జీబీసీరోడ్డుపై బైఠాయించి విగ్రహం ఏర్పాటు చేయాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కోన మాట్లాడుతూ ఎన్నికలలో కుల బలంతో గెలిచేరోజుల్లో జనబలంతో మూడుసార్లు బాపట్ల ఎమ్మెల్యేగా గెలిచిన కోన ప్రభాకరరావు మంత్రిగా, గవర్నర్‌గా పనిచేశారన్నారు. అలాంటి వ్యక్తి విగ్రహాన్ని అభివృద్ధి పేరిట తీర్మానం చేసి తొలగించారన్నారు. అభివృద్ధి పనులు పూర్తిఅయిన తర్వాత అదే స్థానంలో విగ్రహం ఏర్పాటు చేస్తామని అలాగే ఎన్టీరామారావు, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, గుర్రంజాషువా, పొట్టి శ్రీరాములు విగ్రహాలు తొలిగించారని వాటిని కూడా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. దీనికి సంబంధించి కలెక్టర్‌కు వినతిపత్రం ఇవ్వటమే కాకుండా సుప్రీంకోర్టు తీర్పును కూడా జతపర్చామన్నారు. కార్యక్రమంలో పట్టణ, మండల అధ్యక్షులు కాగిత సుధీర్‌బాబు, మరుప్రోలు ఏడుకొండలురెడ్డి, కోకి రాఘవరెడ్డి, షేక్.నయీద్ పీర్, హరిబాబు, డి.సీతారామిరెడ్డి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## హోమ్‌గార్డుకు రూ.15లక్షల బీమా చెక్కు



ఎస్పీ తుషార్ డూడీ ద్వారా బాధితుడికి రూ.15లక్షల చెక్కును అందజేస్తున్న యాక్సిస్‌బ్యాంక్ అధికారులు

బాపట్ల, జూలై 10 (ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తు కాలు కోల్పోయిన హోమ్‌గార్డుకు ఆర్థికంగా అండగా ఉండేందుకు రూ.15 లక్షల బీమా చెక్కును ఎస్పీ తుషార్ డూడీ గురువారం అందజేశారు. 2003వ సంవత్సరంలో హోమ్‌గార్డుగా నియమితులైన టీ శివకుమార్ బాపట్ల జిల్లా హెడ్‌క్వార్టర్‌లో విధులు నిర్వహిస్తున్నాడు. గత ఏడాది అక్టోబరు 4వ తేదీన విజయవాడ రైల్వేస్టేషన్‌లో రైల్వేటర్న్ డ్యూటీ ముగించుకొని తిరిగి బాపట్ల వస్తుండగా ప్రమాదానికి గురై కుడి మోకాలు కింది భాగం పూర్తిగా విరిగిపోయింది. దీంతో కాలును పూర్తిగా తొలిగించాల్సిన పరిస్తితి వచ్చింది. ఈ విషయాన్ని తెలుసుకున్న ఎస్పీ వెంటనే ఏఆర్ డీఎస్పీ విజయసారధి, హోమ్‌గార్డు ఆర్ఐ శ్రీకాంత్‌లను ఆదేశించటంతో హోమ్‌గార్డుకు మెరుగైన చికిత్స అందించే విధంగా చర్యలు తీసుకున్నారు. కృత్రిమ కాలు అమర్చారు. ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న శివకుమార్‌కు పొన్నూరు యాక్సిస్‌బ్యాంక్‌లో ఉన్న శాలరీ ప్యాకేజి అకౌంట్ ద్వారా రూ.15లక్షల బీమా త్వరగా అందేవిధంగా చేశారు. బ్యాంక్ అధికారులు ఎస్పీ చేతుల మీదగా శివకుమార్‌కు చెక్కు అందజేశారు.

### పీఏసీఎస్ అధ్యక్షుడిగా రమేష్ బాధ్యతల స్వీకరణ

భట్టిప్రోలు (కొల్లూరు), జూలై 10 (ఆంధ్రజ్యోతి): భట్టిప్రోలు పీసీఏఎప్ చైర్మన్‌గా పరుచూరి రమేష్ గురువారం బాధ్యతలు చేపట్టారు. స్థానిక పీఏసీఎస్ కార్యాలయంలో సీఈవో వేముల శ్రీనివాస్ ఆధ్వర్యంలో త్రిసభ్య కమిటీ సభ్యుల్లో చైర్మన్‌గా రమేష్, ఇద్దరు డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేసి మినిట్ బుక్‌లో సంతకాలు చేసి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా చైర్మన్‌ను టీడీపీ నాయకులు సత్కరించారు. కార్యక్రమంలో మోటూరి పుణ్య శ్రీనివాసరావు, వేములపల్లి జగన్నాథరావు, వాకా శేషుబాబు, దినాకర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

### మండలంలోని చైర్మన్ల ప్రమాణ స్వీకారం

చెరుకుపల్లి, జూలై 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని మూడు ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘాల కమిటీ, సభ్యులు గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వారు సంఘ పరిధిలోని రైతులకు అన్నిసేవలు అందుబాటులోకి తెచ్చి సంఘ అభివృద్ధికి మరింత పాటుపడుతామన్నారు. గూడవల్లిలోని ప్రమాణ స్వీకారానికి టీడీపీ నాయకులు ఎం రాధాకృష్ణమూర్తి, మల్లాది రామకృష్ణ, గోగినేని రాజేష్, మార్కెట్ యార్డువైస్ చైర్మన్ గోగినేని వసుధ, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలి

● మార్కెట్‌యార్డు చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి

బాపట్లరూరల్, జూలై 10 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించాలని మార్కెట్‌యార్డు చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం బాపట్ల నారాయణ కళాశాలలో నిర్వహించిన పేరెంట్స్ మీట్ 2.0 కార్యక్రమాన్ని నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఏఎంసీ చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు నిర్దిష్టమైన లక్ష్యాన్ని ఎంచుకొని లక్ష్యసాధనకు కృషి చేయాలన్నారు. చక్కగా చదువుకొని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జె.శ్రీనివాస్, ఏవో కె.శ్రీకాంత్, అధ్యాపకులు కాంతరావు, రవిబాబు, కిరణ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గురు పూజోత్సవం



పేటేరు నాగసాయిబాబా మందిరంలో పూజల్లో పాల్గొన్న మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్



బాపట్లలో గురుపూర్ణిమ సందర్భంగా పూజలు నిర్వహిస్తున్న భక్తులు, పండితులు

రేపల్లె, జూలై 10(ఆంధ్రజ్యోతి): గురుపౌర్ణమిని పురస్కరించుకుని నియోజకవర్గంలో సాయిబాబా మందిరాల్లో తెల్లవారుజాము నుంచే స్వామికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. గురు వారం గురుపౌర్ణమిని పురస్కరించుకుని మండలంలోని పేటేరు గ్రామం బాపూజీ తోట వద్ద నాగసాయిబాబా దేవాలయం, రామకోటిపేటలోని సాయిమందిరం, చిన్నకూరగాయల మార్కెట్‌వద్ద సాయిబాబా దేవాలయం, ఇసుకపల్లిలోని సాయిబాబాదేవాలయంలో అర్చకుల ఆధ్వర్యంలో పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమంలో మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్ పూజల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వేలాదిమంది భక్తులు స్వామి ప్రసాదాన్ని తీసుకున్నారు.

● చెరుకుపల్లి (ఆంధ్రజ్యోతి): మండలంలోని చెరుకుపల్లి వీరరాఘవపేటలోని షిర్డి సాయిబాబా మందిరంలో పరుశురామ బ్రాహ్మణసేవా సమాఖ్యసమితి ఆధ్వర్యంలో వేద పండితులు పొదిలి గణేష్‌శర్మ, పంతుల పవన్ రవీంద్రశర్మలకు సన్మానం చేశారు.

● నగరం (ఆంధ్రజ్యోతి): నగరంమండలంలోని ఈదుపల్లిలో షిర్డిసాయిబాబా ఆలయంలో ఆలయ చైర్మన్ కామరాజుగడ్డ సురేష్‌బాబు ప్రత్యేక పూజలు చేశారు.

● వేమూరు(ఆంధ్రజ్యోతి): మండల పరిధి గ్రామాల్లోని షిరిడి సాయి మందిరాల్లో గురుపూర్ణిమను భక్తి ప్రపత్తులతో నిర్వహించారు. అన్నదానం నిర్వహించారు.

● అమృతలూరు (ఆంధ్రజ్యోతి) : స్థానిక సాయిబాబా ఆలయం నందు గురు పౌర్ణమి వేడుకలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అన్నసంతర్పణ చేశారు.

### సాయిబాబా మందిరంలో..

బాపట్ల, జూలై 10 (ఆంధ్రజ్యోతి): పట్టణం లోని కొత్తబస్టాండ్ కూడలిలో ఉన్న షిరిడి సాయిబాబా మందిరంలో గురువారం గురుపూర్ణమా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక దివ్యాలంకారంలో స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు.

## విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి



పేరెంట్ టీచర్ మీట్‌లో పాల్గొని మాట్లాడుతున్న మురళీకృష్ణ

భట్టిప్రోలు, కొల్లూరు, జూలై 10 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో విద్యాబుద్ధులు నేర్చుకోవాలని టీడీపీ మండల అధ్యక్షుడు మైనేని మురళీకృష్ణ పేర్కొన్నారు. సోమవారం కొల్లూరులో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో నిర్వహించిన పేరెంట్ టీచర్స్ మీట్‌లో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశం గురించి ఆయన వివరించారు. ప్రభుత్వం పాఠశాలల్లో కల్పిస్తున్న సదుపాయాలను విద్యార్థులు అందిపుచ్చుకుని భవిష్యత్‌లో ఉత్తమ పౌరులుగా ఎదగాలని సూచించారు. ట్రిపుల్ ఐటి సాధించిన ఐదుగురు విద్యార్థులను ఘనంగా సత్కరించడంతో పాటు పేద విద్యార్థిని బాలఅమృతకు తనవంతుగా రూ.10 వేలు ఆర్థిక సాయం ప్రకటించారు. ఆయా పాఠశాలల్లో జరిగిన కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ డాక్టర్ కనగాల మధుసూదనప్రసాద్, ఉపసర్పంచ్ దూళిపూడి కృష్ణ, ఎస్ఎంసీ చైర్మన్లు, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

● భట్టిప్రోలు మండలంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థులు అభ్యసన ఫలితాలు, క్రమశిక్షణ, విద్యా ప్రమాణాలపై చర్చ నిర్వహించారు. అనంతరం ఆటల పోటీలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో జడ్పీటీసీ ఉదయభాస్కరి, ఎంఈవో దేవరాజు, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనంతో పాటు దాతల సహకారంతో విందు ఏర్పాటు చేశారు.

### అమృతలూరులో..

అమృతలూరు, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు గురువారం నిర్వహించిన మెగా పేరెంట్స్ సమావేశానికి విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి విశేష స్పందన లభించింది. కార్యక్రమానికి హాజరైన ఎంఈవో రమేష్‌బాబు మాట్లాడుతూ పిల్లల విద్య గురించి తల్లిదండ్రులు తెలుసుకోవడానికి ప్రభుత్వం ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిందన్నారు. అనంతరం విద్యార్థులు తమ తల్లులను పూజించారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ వినయ్‌బాబు, గుత్తికొండ శాంతకుమారి, మైనేని రత్నప్రసాద్, బొల్లు వెంకటసూర్యనారాయణ, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

● వేమూరు, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలతో పాటు జూనియర్ కళాశాలలో గురువారం మెగా పేరెంట్స్ మీట్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అభివృద్ధి కమిటీ చైర్మన్‌లు, తల్లిదండ్రులు, విద్యార్థులు, గ్రామాల పెద్దలు పాల్గొన్నారు. వేమూరులో నిర్వహించిన కార్యక్రమంలో పార్లమెంటరీ స్థాయి టీడీపీ అధికార ప్రతినిధి జొన్నలగడ్డ విజయబాబు హాజరై విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు.

## గురువులకు బీజేపీ నాయకుల సన్మానం



చిన్మయ మిషన్ మాతాజీని, యోగా గురువు ధూళిపాళ్ళ శైలజను సన్మానిస్తున్న బీజేపీ నాయకులు బంగారుబాబు, అనీల్‌కుమార్

బాపట్ల, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం బాపట్ల పట్టణంలో గురుపూజోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ రంగాల్లో విశిష్ఠ సేవలందిస్తున్న గురువులను సత్కరించారు. వారి ఆశీర్వచనాలు అందుకున్నారు. సూర్యలంకరోడ్డులోని ఇంజమూరివారి తోటలోని ఆధ్యాత్మిక కేంద్రమైన చిన్మయమిషన్ నిర్వాహకురాలు శ్రీమాతాజీని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొండమూది బంగారుబాబు సత్కరించారు. అదేవిధంగా దశాబ్దాలుగా యోగా గురువుగా వేలాదిమందికి శిక్షణ ఇస్తున్న యోగా గురువు ధూళిపాళ్ళ శైలజను బీజేపీ సీనియర్ నాయకుడు కొండారెడ్డి అనీల్‌కుమార్ సన్మానించి ఆశీర్వచనాలు అందుకున్నారు. బీజేపీ నాయకులు ఒక్కొక్కరు విశేష సేవలందిస్తున్న వారిని సన్మానించి ఆశీస్సులు అందుకున్నారు.

### చెట్ల ఆకులు తింటూ కార్మికుల నిరసన

బాపట్ల, జూలై 10 (ఆంధ్రజ్యోతి): ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన ఆందోళనలో భాగంగా గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద చెట్ల ఆకులు తింటూ నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు కె.శరత్, కార్మిక సంఘనాయకులు రత్నం, నాని, అశోక్, మురళీకృష్ణ, హరిబాబు, సాంబిరెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాలకు న్యాయం చేసేలా పాలన

● ఎమ్మెల్యే ఆనందబాబు



జంపనిలో ఇంటింటికి తిరిగి కరపత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు

వేమూరు, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసే దిశలో కూటమి పాలన కొనసాగుతోందని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా గురువారం ఆనందబాబు జంపనిలో పర్యటించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమాన్ని అభివృద్ధిని తెలియజేస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డ్వాక్రా సంఘాల ద్వారా మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని వివరించారు. విద్యార్థుల తల్లులను పలకరిస్తూ తల్లికి వందనం ద్వారా ఆర్థిక సాయం అందినది లేనిది అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు గాజుల వెంకటసుబ్బయ్య, వ్యవసాయ మార్కెట్‌యార్డు చైర్‌పర్సన్ గొట్టిపాటి పూర్ణకుమారి, మైనారిటీ సెల్ నాయకులు షేక్ హనీఫ్, మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల రవి, యార్డు వైస్ చైర్మన్ అమ్మిశెట్టి కిషోర్, యోబు, గవిని లక్ష్మీదుర్గ, పల్లా వాసుదేవనాయుడు, జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

### భట్టిప్రోలు మండలంలో తొలిఅడుగు

భట్టిప్రోలు (కొల్లూరు), జూలై 10 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని చింతమోటు, పెదలంక, పెసర్లంక గ్రామాల్లో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మూడు గ్రామాల్లో ఇంటింటికి తిరిగి ఏడాది పాలనలో కూటమి చేసిన అభివృద్ధి సంక్షేమం కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. మాజీ ఎమ్మెల్యే ముమ్మనేని వెంకటసుబ్బయ్య, వంగా సాంబిరెడ్డి, గొట్టిపాటి పూర్ణకుమారి, తూనుగుంట్ల సాయిబాబా, జడ్పీటీసీ ఉదయభాస్కరి తదితరులు పాల్గొన్నారు.

### ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

కొల్లూరు, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు కొల్లూరులోని ఎంప్లాయిస్ రిక్రియేషన్ క్లబ్‌లో బాధిత కుటుంబసభ్యులకు అందజేశారు. మండలపరిధిలోని దోనేపూడి గ్రామానికి చెందిన లంక అంకమ్మ రూ.1,26,611లు, కృష్ణనగర్ గ్రామానికి చెందిన నెరుసు నాగాంజనేయులు రూ.55,000లు చెక్కులను గురువారం ఎమ్మెల్యే పంపిణీ చేశారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఎమ్మెల్యే ఆనందబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మైనేని మురళీకృష్ణ, మాజీ ఎంపీపీ డాక్టర్ కనగాల మధుసూదనప్రసాద్, గొట్టిపాటి పూర్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

### నూతన ప్రణాళికల ద్వారా ఉన్నతమైన విద్య

వేమూరు, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని జంపని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బదిరి నారాయణ అధ్యక్షతన మెగా పేరెంట్స్ మీట్ కార్యక్రమం నిర్వహించారు. హాజరైన ఎమ్మెల్యే పాఠశాలలో వనరులు పరిశీలించారు. విద్యా ప్రమాణాల విషయాలపై ఉపాధ్యాయులతో చర్చించారు. అనంతరం సభలో మాట్లాడుతూ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాఠశాల అభివృద్ధి కమిటీ పాలకవర్గం సంయుక్త సమావేశానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో మెలగాలని పోటీతత్వంతో సంస్కారవంతమైన విద్యను అభ్యసించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ వేల్పుల విజయ్, యార్డు చైర్‌పర్సన్ పూర్ణకుమారి, మండల అధ్యక్షులు వెంకటసుబ్బయ్య, మైనారిటీ సెల్ నాయకులు హనీఫ్, వైస్ చైర్మన్ కిషోర్‌కుమార్, ఎంఈవో వెంకటేశ్వర్లు, గవిని లక్ష్మి దుర్గ, వాసుదేవనాయుడు, యోబు, వేల్పుల రవి తల్లిదండ్రులు, విద్యార్థులు, పాల్గొన్నారు.



పట్టణంలోని భవిత పాఠశాలల్లో చదువుకుంటున్న విభిన్న ప్రతిభావంతుల విద్యార్థులకు మంత్రి అనగాని సత్యప్రసాద్ ట్రైసైకిళ్ళను అందజేశారు. భవిత పాఠశాలకు అవసరమైన సౌకర్యాలను కల్పిస్తామని హామీనిచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. **(రేపల్లె)**

## హైవెండ్ హైస్కూల్లో మెగా పేరెంట్స్‌డే



హైవెండ్ హైస్కూల్లో మొక్కలతో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు

కర్లపాలెం, జూలై 10(ఆంధ్రజ్యోతి): కర్లపాలెంలోని హైవెండ్ అండ్ ప్రైమరీ హైస్కూల్లో గురువారం మెగా పేరెంట్స్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల జీవితంలో తల్లిపాత్ర అనిర్వచనీయమని హైవెండ్ హైస్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ బొడ్డు సాయిమహేంద్రబాబు అన్నారు. ప్రతి విద్యార్థికి ఒక మొక్కను అందజేసి దాని వివరాలు నమోదు చేసి గ్రీన్‌పాస్‌పోర్ట్ అందించారు. మెగా పేరెంట్స్‌డే 2.0లో తల్లిదండ్రులు, షైనింగ్ స్టార్ అవార్డు విజేతలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. కార్యక్రమం లో చైర్మన్ ఉదయచంద్రరావు, ఎండీ సాయిమహేంద్రబాబు, డైరెక్టర్ చాందిని, ఉపాధ్యాయులు రఫీ, షర్మిల, దివ్య, జెరీనా, అనిత తదితరులు పాల్గొన్నారు.

● కర్లపాలెం మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో మెగా పేరెంట్స్‌డే వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. అన్ని పాఠశాలలో విద్యార్థులకు మొక్కలు అందజేశారు. పలు పాఠశాల్లో ఎంఈవోలు విజయశ్రీ, మనోరంజనీ, ఎంపీడీవోలో అద్దూరి శ్రీనివాసరావు పాల్గొని తల్లిదండ్రుల సమావేశాలు, మొక్కలు ప్రాముఖ్యత గురించి వివరించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు తదితరులు చిన్నారులకు మొక్కలను అందజేశారు.

● ఎంపీపీఎస్ కర్లపాలెంలో జరిగిన పేరెంట్స్‌డే సందర్భంగా జడ్పీటీసీ పిట్ల వేణుగోపాలరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నా రు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులకు పోటీలు నిర్వహించి బహుమతులను అందజేసి మొక్కలను పంపిణీ చేశారు.

# బంధం..బాధ్యత..భరోసా..!



నకరికల్లు పాఠశాలలో పిల్లలను ఆశీర్వదిస్తున్న తల్లులు..



చిలువూరులో బిడ్డతో కలిసి భోజనం చేస్తున్న తల్లి

పాఠశాలల్లో గురువారం నిర్వహించిన మెగా పేరెంట్స్ అండ్స్ టీచర్స్ మీటింగ్(పీటీఎం) 2.0 ఒక పండగ వాతావరణం తలపించింది. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో పాటు.. ప్రజా ప్రతినిధులను, పూర్వ విద్యార్థులను భాగస్వామ్యం చేయడంతో.. బంధం, బాధ్యత, భరోసా వికసించాయి. పిల్లల ఎదుగుదలను, నైపుణ్యాలను తెలుసుకుని..తల్లిదండ్రులు.. సంతోష పడ్డారు. ఆనందంగా వారే పిల్లలై.. ఆటల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు తామేం చేస్తున్నామో.. చేయాలో వివరిస్తూ.. తమ బాధ్యతను మరోసారి గుర్తెరిగారు. ప్రజా ప్రతినిధులు విద్యాభివృద్ధికి, ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు, వసతుల కల్పనకు తమవంతు సహకారం ఎల్లప్పుడూ కల్పిస్తామని భరోసా కల్పించారు. తమకు విద్యా బుద్ధులు నేర్పిన బడి అభివృద్ధికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని పూర్వ విద్యార్థులు చెప్పుకొచ్చారు. మొత్తం మెగా పీటీఎం 2.0.. మెగా విజయవంతమైంది.

- ఆంధ్రజ్యోతి నెట్‌వర్క్




కర్లపాలెంలోని ఓ ప్రైవేట్ స్కూల్లో మొక్క అందుకున్న సంతోషంలో..




గుంటూరులోని పాఠశాలలో ఆశీర్వాదం తీసుకుంటున్న చిన్నారులు



వేమవరం పాఠశాలలో హాజరైన తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు



సత్తెనపల్లి ఉన్నత పాఠశాలలో ఉత్సాహంగా తాడు లాగుతున్న తల్లులు

# 2027 జనగణన..!

- రెండేళ్లలో ప్రారంభమయ్యే అవకాశం
- జిల్లాల వారీగా రానున్న జనాభా లెక్కల స్పష్టత
- గణాంకాల ఆధారంగా అభివృద్ధి, సంక్షేమానికి ప్రణాళిక
- నేడు ప్రపంచ జనాభా దినోత్సవం



గుంటూరు, జూలై 10 (ఆంధ్రజ్యోతి): దేశంలో 2011 నుంచి జనాభా లెక్కలు తేల్చకపోవడంతో.. జిల్లాలో జనాభాపై స్పష్టత లేకుండా ఉంది. కేవలం ప్రొజెక్షన్స్ మాత్రమే జిల్లా యంత్రాంగం వద్ద అందుబాటులో ఉంది. దీంతో సంక్షేమ, అభివృద్ధి ప్రణాళికలు, కార్యక్రమాలు రూపొందించి అమలు చేయడంలో కొన్ని సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. పదేళ్లకోసారి జనాభ లెక్కలు దేశ వ్యాప్తంగా జరుగుతాయి. 2021 జనగణన కరోనా కారణం వల్ల ఆగితే..మరో వైపు రాజకీయ రంగు అంటుకుంది. కొన్ని రాజకీయ పార్టీలు ప్రతిఘటించడంతో ఈ ప్రక్రియ ఆగిపోయింది. ఎట్టకేలకు ఇటీవలే కేంద్ర ప్రభుత్వం తాజాగా జనాభా లెక్కలకు ఆదేశాలు జారీ చేసింది. జనగణన 2027లోనే జరిగే అవకాశం ఉంది.

### యువతకు సాధికారత..

జూలై 11న ప్రపంచ జనాభ దినోత్సవాన్ని జరుపుతారు. 1987లో ఇదే తేదీన ప్రపంచ జనాభ ఐదు బిలియన్లకు చేరుకోవడంతో ఆ రోజు నుంచి ప్రతి సంవత్సరం వరల్డ్ పాపులేషన్ డే నిర్వహిస్తున్నారు. కుటుంబ నియంత్రణ, లింగ సమానత్వం, పేదరికం, తల్లి ఆరోగ్యం, మానవ హక్కులు వంటి వివిధ జనాభ సమస్యలపై ప్రజలకు అవగాహన పెంచడమే ఈ కార్యక్రమం లక్ష్యం. కాగా ఏటా ఏదో ఒక ఇతివృత్తాన్ని యూఎన్ సెక్రటరీ జనరల్ ప్రకటిస్తారు. న్యాయమైన, ఆశాజనకమైన ప్రపంచంలో తాము కోరుకునే కుటుంబాలను సృష్టించుకోవడానికి.. యువతకు సాధికారమివ్వడం అనే ఇతివృత్తంతో 2027 ప్రపంచ జనాభా దినోత్సవాన్ని జరపాల్సిందిగా ఐక్యరాజ్య సమితి ఆదేశించింది.

### 2011లో ఉమ్మడి గుంటూరు జనాభా

ఉమ్మడి గుంటూరు జిల్లా జనాభా.. 2011 జగన గణన ప్రకారం 48,87,813 మందిగా తేల్చారు. అందులో మహిళలు 24,40521, పురుషులు 24,47,292 మందిగా ఉన్నారు. అప్పటి వరకు ఎనిమిది నుంచి తొమ్మిది శాతం మధ్యన ప్రతి పదేళ్ల కోసారి జనాభ పెరుగుదల నమోదయ్యేది. అనంతరం కుటుంబ నియంత్రణపై ప్రజల్లో అవగాహన పెరగడంతో.. ఒకరు లేదా ఇద్దరు పిల్లలు అన్న భావనలో తల్లిదండ్రులు ఉన్నారు. మారిన జీవన శైలి, ఆహారపు అలవాట్లు కూడా సంతానోత్పత్తిపై ప్రభావం చూపుతున్నాయి. బాగా వయస్సు మీద పడిన తర్వాత పురుషులు, మహిళలు పెళ్లి చేసుకొంటున్నారు. అప్పటికే వయస్సు మీరిపోతుండటంతో పెళ్లి కాని ప్రసాదులు మిగిలిపోతున్నారు. ఒకవేళ పెళ్లి అయినా చాలా సంవత్సరాల పాటు పిల్లలు పుట్టక మానసికంగా ఇబ్బందులు పడుతున్నారు. గతంలో ప్రభుత్వాలు కూడా ఒకరిద్దరికే సంతానం పరిమితం చేయాలని చెప్పేవి. నేడు ఎక్కువ మందిని కనాలని ప్రజాప్రతినిధులు బహిరంగ సభల్లోనే పిలుపునిస్తున్నారు. మన శక్తి అంతా యువతేనని, దాంతోనే ప్రపంచంలో అగ్రగామిగా ఎదగొచ్చని చెబుతున్నారు.



ఉమ్మడి గుంటూరు జిల్లా మ్యాపు..

### విస్తరిస్తున్న పట్టణాలు

కాగా జనసాంద్రత పెరుగుతున్న కారణంగా పల్లెల నుంచి పట్టణాలకు వలసలు రెట్టింపు అయ్యాయి. అలానే పట్టణ ప్రాంతాలు క్రమేపి విస్తరిస్తున్నాయి. దీంతో పొలాలు కాస్త రియల్ ఎస్టేట్ వెంచర్లుగా మారిపోతున్నాయి. కొత్తగా పొలాలు సాగులోకి రాని పరిస్థితి ఏర్పడింది. గుంటూరు నగరాన్ని తీసుకొంటే అమరావతి రోడ్డు, ఏటుకూరు రోడ్డు, పొన్నూరు రోడ్డు, నల్లపాడు, పెదపలకలూరు, నందివెలుగు రోడ్ల వైపు భారీగా పట్టణం విస్తరించింది. మంగళగిరి, తాడేపల్లి అయితే ఒకవిధంగా కలిసిపోయాయి. అమరావతి రాజధాని కారణంగా ఈ రెండిటిని ఒక మునిసిపల్ కార్పొరేషన్‌గా చేయడంతో అక్కడొక నగరం రూపాంతరం చెందుతోంది. త్వరలో అమరావతి రాజధాని నగరం అందుబాటులోకి రానుంది. తెనాలి, నరసరావుపేట, పొన్నూరు, చిలకలూరిపేట, వినుకొండ, మాచర్ల పట్టణాలు విస్తరిస్తున్నాయి.

# సస్పెన్షన్ ఎత్తివేత

- విధుల్లో చేరిన 9 మంది మున్సిపల్ ఉద్యోగులు

చిలకలూరిపేట, జూలై 10 (ఆంధ్రజ్యోతి): చిలకలూరిపేట మున్సిపాలిటీలో గతంలో జరిగిన రూ.34 లక్షల కుంభకోణంలో సస్పెండ్ అయిన 9 మంది ఉద్యోగులను గుంటూరు మున్సిపల్ రీజినల్ డైరెక్టర్ ఉత్తర్వుల మేరకు గురువారం తిరిగి విధుల్లోకి తీసుకున్నారు. వీరంతా వేర్వేరు మునిసిపాలిటీలలో ప్రస్తుతం పని చేస్తున్నారు. వీరిలో నరసరావుపేట మున్సిపాలిటీకి చెందిన నలుగురు, చిలకలూరిపేటకు చెందిన ఇద్దరు, వెంకటగిరికి చెందిన ఇద్దరు, చీరాలకు చెందిన ఒకరు ఉన్నారు. కందుకూరులో మునిసిపల్ మేనేజర్‌గా పనిచేసిన విజయలక్ష్మి సస్పెన్షన్ ఇంకా కొనసాగుతోంది. ఉద్యోగుల సస్పెన్షన్ ఎత్తివేసినప్పటికీ వారిపై విచారణ కొనసాగుతుంది.

### అసలు ఏం జరిగిందంటే..

చిలకలూరిపేట మునిసిపల్ ఖజానాకు డబ్బు జమ చేయడానికి వచ్చిన ప్రజలకు నకిలీ రసీదులు ఇచ్చి.. రూ.34,34,397 కాజేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో జరిగిన ఈ కుంభకోణంలో.. అవుట్ సోర్సింగ్ ఉద్యోగి గంగా భవాని ప్రధాన బాధ్యురాలిగా అధికారులు గుర్తించారు. ఆమెపై పోలీసు కేసు కూడా నమోదైంది. చాలా కాలంగా గంగా భవాని పరారీలో ఉంది. మున్సిపల్ కౌన్సిల్ సమావేశాల్లో టీడీపీ కౌన్సిలర్లు అధికారులను ఈ అంశంపై నిలదీశారు. అధికారులు స్పష్టత ఇవ్వకుండా కాలం గడిపారు. ఈలోగా రూ.12 లక్షల నగదు ఖజానాకు జమ అయ్యింది. ఇంకా రూ.22 లక్షలకు పైగా జమ కావాల్సి ఉంది. కూటమి ప్రభుత్వం వచ్చాక ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు దీనిపై దృష్టి సారించారు. ప్రాథమిక విచారణ జరిగింది. మొత్తం 15 మంది మున్సిపల్ సిబ్బంది దీనికి బాధ్యులని విచారణలో తేల్చారు. వీరిలో ఒకరు చనిపోయారు. పలువురు వేర్వేరు మునిసిపాలిటీలకు బదిలీ అయ్యారు. వీరిలో పది మందిని విధుల నుంచి సస్పెండ్ చేశారు. మరో నలుగురు ఉన్నతాధికారులపై చర్యలకు ప్రభుత్వానికి సిఫార్సు చేశారు. సస్పెండ్ అయిన ఉద్యోగులందరూ కలిసి రూ.22 లక్షల పెండింగ్ మొత్తాన్ని మునిసిపాలిటీకి ఇటీవలే జమ చేశారు. దీనితో ప్రస్తుతానికి సస్పెన్షన్ ఎత్తివేశారు. ఈ కుంభ కోణంపై సమగ్ర విచారణ జరిపించాలని మునిసిపల్ శాఖ మంత్రి పి. నారాయణకు ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు ఇటీవలే లేఖ రాశారు. ఈ కుంభకోణంపై విజిలెన్స్ విచారణ కోరుతూ మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని రాసిన లేఖను కూడా ఆయన మంత్రి నారాయణకు పంపించారు.

# ఆంధ్రప్రదేశ్ మీ అయ్య జాగీరు కాదు

- దేశంలో, ఏపీలో అంబేడ్కర్ రాజ్యాంగం నడుస్తోంది
- జెండా మోసిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తా
- ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు వెల్లడి

మాచవరం, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : 'ఆంధ్రప్రదేశ్ మీ అయ్య జాగీరు కాదు... దేశంలో అంబేడ్కర్ రాజ్యాంగం ఎలా నడుస్తుందో ఆంధ్రప్రదేశ్‌లో అదే రాజ్యాంగం నడుస్తుంది, మీ తాత రాజారెడ్డి రాజ్యాంగం ఇక్కడ నడవదు.' అని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం రాత్రి మాచవరం మండలంలోని శ్రీ రుక్మిణీపురం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి ఎమ్మెల్యే యరపతినేని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ తల్లికి వందనం నగదు ఎంత మంది పిల్లలకు వచ్చిందని తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. వృద్ధుల యోగ క్షేమాల తెలుసుకుంటూ.. ప్రజలను ఉత్సాహపరిచారు. గ్రామంలో పార్టీలకు అతీతంగా ప్రతి ఇంటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల కర పత్రాలను అందజేసి, వాటి గురించి ప్రజలకు వివరించారు. అనంతరం పార్టీ మండల అధ్యక్షుడు బడిగుంచల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నంగా ఉన్నప్పటికీ సీఎం చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తున్నారని తెలిపారు. అదే విధంగా గురజాల నియోజక వర్గంలో కూడా ఇప్పటికే సుమారు రూ.800 కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలతో పాటు సంక్షేమ పథకాలు అందించటం జరిగిందన్నారు. రాష్ట్రం విడి పోయినప్పుడు చంద్రబాబు నాయుడుని ఏపీలోకి తీసుకురావడం గురజాల నియోజక వర్గం నుంచే ప్రారంభమైందని గుర్తుచేశారు.



దివ్యాంగురాలు రాజేశ్వరికి కరపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే

### అప్పుడు రూ.3వేలు.. ఇప్పుడు రూ.6 వేలు

గత వైసీపీ ప్రభుత్వంలో దివ్యాంగురాలు కింద మూడు వేలు రూపాయలు తీసుకున్నానని, కూటమి ప్రభుత్వం రాగానే ఆరు వేల రూపాయలు తీసుకుంటున్నానని శ్రీ రుక్మిణీపురం గ్రామానికి చెందిన దివ్యాంగురాలు రాజేశ్వరి ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావుకు చెప్పింది. పుట్టుకతోనే దివ్యాంగురాలై నడవలేని స్థితిలో ఉన్న రాజేశ్వరి పరిస్థితిని గమనించిన యరపతినేని నేల మీద కూర్చొని ఆమె ఆరోగ్య పరిస్థితులు, కుటుంబ విషయాలు తెలుసుకున్నారు. సర్టిఫికెట్‌లో 90 శాతం వైకల్యం ఉందని ఆమె ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చింది. రూ.15వేలు పింఛన్ వచ్చే విధంగా ఉన్నతాధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటానని యరపతినేని దివ్యాంగురాలికి హామీ ఇచ్చారు.

### జెండా మోసిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తా

అధికారంలో ఉన్నా, అధికారంలో లేకున్నా తనను ఎప్పుడూ నియోజక వర్గ ప్రజలు ఎమ్మెల్యేగానే చూశారని, మాజీ ఎమ్మెల్యేగా ఎప్పుడూ చూడలేదన్నారు యరపతినేని. పార్టీ జెండా మోసిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తానని సభలో యరపతినేని తెలిపారు. శ్రీ రుక్మిణీపురంలో తొలిసారి 1994లో ఎమ్మెల్యే అయిన తర్వాత తానే తారు రోడ్డు వేయించానని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు రాజశేఖరరెడ్డి, పిడుగురాళ్ళ మార్కెట్ యార్డు చైర్మన్ వీరాస్వామి, స్థానిక నాయకులు దేశబోయిన అప్పారావు, తుల్లిబిల్లి రాధాకృష్ణ, మార్కెట్ యార్డు డైరెక్టర్ కోటయ్య, తుల్లిబిల్లి అసనయ్య, పిడుగురాళ్ల జెడ్పీటీసీ సభ్యుడు జంగా వెంకటకోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# చిరు కాంట్రాక్టర్లకు తీపి కబురు..

- ఉపాధి హామీ పథకం పెండింగ్ బిల్లులకు మోక్షం
- 2014- 19 పనులకు.. రూ. 180 కోట్లు విడుదల
- నెల రోజుల్లో మెటీరియల్ సప్లయర్స్‌కు అందించే అవకాశం

గుంటూరు, జూలై 10(ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పనుల కోసం మెటీరియల్ సప్లై చేసిన చిరు కాంట్రాక్టర్లకు కేంద్రం తీపి కబురు చెప్పింది. 2014- 19 మధ్యన జాతీయ ఉపాధి హామీ పథకం కింద రాష్ట్రంలో జరిగిన పలు పనులకు సంబంధించి పెండింగులో ఉన్న బకాయి రూ.180 కోట్లను కేంద్రం విడుదల చేసింది.

### గత ప్రభుత్వం కక్ష సాధింపు..

ఎన్‌ఆర్‌ఈజీఎస్ పనుల్లో భాగంగా 2014- 19 మధ్య చిన్న స్థాయి మెటీరియల్ సప్లయర్స్ చేపట్టిన రూ. 250- 300 కోట్ల విలువైన పనులకు సంబంధించి గత వైసీపీ ప్రభుత్వం కక్ష సాధింపు ధోరణి అవలంబించింది. సాఫ్ట్‌వేర్ మార్పులతో పాటు, సప్లయర్ల బిల్లులు మొత్తం ఆపివేయడం జరిగింది. గత ఆరు సంవత్సరాలుగా వీరికి ఒక్క పైసా బిల్లులు కూడా చెల్లించలేదు.

### నెల రోజుల్లో చెల్లింపులు..


కూటమి బాధ్యతలు స్వీకరించిన తరువాత కేంద్ర, రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖల మధ్య సమన్వయం జరిగి, పాత సాఫ్ట్‌వేర్‌ను తిరిగి అమలులోకి తీసుకొచ్చారు. 4.3 లక్షల పనుల్లో 3.5 లక్షల పనులను తిరిగి గుర్తింపులోకి తెచ్చి వాటికి నిధులు మంజూరయ్యేలా చేశారు. మిగిలిన పనుల్లోని సాంకేతిక సమస్యలను పరిశీలించి పరిష్కరించడంపై చర్యలు చేపడుతున్నారు. ఈ క్రమంలోనే దాదాపు రూ.180 కోట్ల పెండింగ్ బిల్లులను కేంద్ర ప్రభుత్వం విడుదల చేయనుంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా తగిన మ్యాచింగ్ గ్రాంట్స్ కేటాయించి, వచ్చే 30 రోజుల్లోగా అన్ని బిల్లులను కాంట్రాక్టర్లకు చెల్లించేలా గ్రామీణాభివృద్ధి శాఖకు స్పష్టమైన ఆదేశాలు జారీ అయ్యాయి. ఆ మేరకు మంత్రివర్గ స్థాయిలో జరిగిన సమీక్షలో నిర్ణయం తీసుకున్నారు. దీంతో రూ. 5 నుంచి రూ.15 లక్షల మేర బిల్లులు పెండింగ్ ఉన్న 3.5 లక్షల మంది మెటీరియల్ సప్లయర్స్‌కు న్యాయం జరుగుతుందని తెలుస్తోంది.

### న్యాయం చేసిన కూటమి ప్రభుత్వం: కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని

ఈ సందర్భంగా కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈ ప్రతిష్ఠాత్మక అంశంపై కేంద్రం, రాష్ట్రం మధ్య సమర్థమైన సమన్వయం నెలకొల్పడంలో సీఎం చంద్రబాబు, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కల్యాణ్, కూటమి ఎంపీల చొరవ కీలకంగా ఉందన్నారు. జరిగిన పనులను జరగలేదంటూ వైసీపీ గడిచిన ఐదేళ్లలో ఆ బిల్లులను తొక్కి పెట్టినప్పటికీ మెటీరియల్ సప్లయర్లకు కూటమి ప్రభుత్వం న్యాయం చేసిందన్నారు. కక్ష సాధింపులు ఎల్లకాలం చెల్లవని మరోసారి రుజువైందని మంత్రి పెమ్మసాని పేర్కొన్నారు.

# మొన్న అలా.. నేడు ఇలా..!

- ప్రభుత్వ డొంక రోడ్డు ఆక్రమణ ● ఆంధ్రజ్యోతి కథనంతో వెలుగులోకి ● రైతుల నుంచి వ్యతిరేకత





సిమెంటు రోడ్డు వేసి.. గోడ కట్టేసిన ఐవోసీ

గుంటూరు, జూలై 10 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ డొంక రోడ్లపై ప్రైవేటు వ్యక్తులతో పాటు... బడా కార్పొరేషన్ల కన్ను కూడా పడింది. తాడేపల్లి పాత జాతీయ రహదారి వెంట ఉన్న ఐటీసీ వెనుక ఉన్న సర్వే నంబరు 255, 275-1ఎ, 302, 316-1లలో ఉన్న 2.04 ఎకరాల ప్రభుత్వ భూమిని తమకు కేటాయించాలని ఓ ఎమ్మెల్యే బంధువుకు చెందిన స్థిరాస్తి వ్యాపారి ఏకంగా రెవెన్యూ అధికారులకు అర్జీ పెట్టుకున్న విషయాన్ని ఆంధ్రజ్యోతి వెలుగులోకి తెచ్చిన విషయం తెలిసిందే. ఈ కథనంపై స్పందించిన రైతులు ప్రభుత్వ భూములు ప్రైవేట్ వ్యక్తులకి కేటాయించ వద్దు అంటూ వ్యతిరేకతను తెలియజేస్తూ అర్జీలు ఇచ్చారు. తాజాగా అదే జాతీయ రహదారి వెంట ఉన్న ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సంస్థ రైతుల పొలాలకు వెళ్లే డొంక రోడ్‌ను సీసీ రోడ్‌గా మార్చుకొని రైతులు వారి పొలాల వైపు వెళ్లకుండా అడ్డుగోడను నిర్మించారంటూ పలువురు రైతులు గుంటూరు కలెక్టరేట్‌లో ఫిర్యాదు చేశారు. సదరు రైతుల ఫిర్యాదు ప్రకారం సర్వే నెంబర్ 319-1ఎ, 320 -1డీఎ, 313-2బి భూములలో తమ పొలాలు ఉన్నాయని, అటు వైపు వెళ్ళడానికి పాత జాతీయ రహదారి నుంచి ఆర్.ఎస్. నెంబర్ 303లో 39 సెంట్లు ప్రభుత్వ డొంక దారి ఉందని కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. కాగా ఆ భూమిలో ఐటీసీ అడ్డుగా గోడ నిర్మించడం వల్ల, తమ పొలాలకు వెళ్ళడానికి ఇబ్బంది పడుతున్నామని, కలెక్టర్ పరిశీలించి తగు చర్యలు తీసుకొని, పొలాలకు వెళ్లే డొంక దారిని పునరుద్ధరించాలని రైతులు కోరారు. రాజధానిలో ఎకరం భూమి రూ. ఐదు కోట్లకు పైగా ఉండటంతో ఎవరికి వారు ప్రభుత్వ భూమి కనిపించిందే తడవుగా పాగా వేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ అయిన ఐవోసీ మినహాయింపు కాకపోవడం కొసమెరుపు.

# రప్పా రప్పా అంటే.. ప్రజలు చిత్తుగా ఓడిస్తారు

- హింసను ప్రేరేపించడమే జగన్ ధ్యేయం ● మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి

రెంటచింతల,జూలై 10 (ఆంధ్రజ్యోతి) : మహిళలంటే గౌరవం లేదని, నోటికి ఏదొస్తే అది మాట్లాడడం, హింసను ప్రేరేపించి జనాన్ని చంపడం వైసీపీ నైజమని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి విమర్శించారు. 11 సీట్లిచ్చి జనం ఛీకొట్టినా ఇంకా వైసీపీ నేతలకు సిగ్గురాలేదన్నారు. ఓ మహిళా ఎమ్మెల్యే వ్యక్తిత్వాన్ని హననం చేస్తూ.. మాజీ మంత్రి, ఎమ్మెల్యే మాట్లాడడం ఏంటని ప్రశ్నించారు. గురువారం రెంటచింతలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వైసీపీ నాయకులు రప్పా రప్పా అంటూ ప్రజలను భయపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. ఇదే పద్ధతి కొనసాగితే.. స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు 2029 ఎన్నికల్లో ఆ పార్టీకి డిపాజిట్లు కూడా రావని దుయ్యబట్టారు. మామిడికి గిట్టుబాటు ధరతో పాటు టన్నుకు రూ.4 వేల రాయితీని సీఎం చంద్రబాబు ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. మాజీ సీఎం జగన్ పర్యటనకొస్తే ప్రాణాలు పోవాల్సిందేనని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి పంగులూరి పుల్లయ్య, మండల అధ్యక్ష,ఉపాధ్యక్షులు అబ్బిరెడ్డి, శ్రీనివాస రావు, సుమంత్‌రెడ్డి, శౌరెడ్డి, రామకృష్ణ, రాయపరెడ్డి,వెన్నా కృష్ణారెడ్డి, నాళం పెదబాబు, ప్రభురాజ్, మండలపు హనిమిరెడ్డి, అల్లం బ్రహ్మారెడ్డి, సిద్దయ్య, దానయ్య, కోటేశ్వరరావు, సాయి పాల్గొన్నారు.

# చేనేత కార్మికుడికి జాతీయ అవార్డు



డిజైన్‌లో నిమగ్నమైన కర్నాటి మురళి

సత్తెనపల్లి, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : పట్టణానికి చెందిన చేనేత కార్మికుడు కర్నాటి మురళి వీవింగ్‌లో జాతీయ అవార్డుకు ఎంపికయ్యాడు. 40 సంవత్సరాలుగా చేనేతలో మురళీ వివిధ డిజైన్‌లు తయారు చేస్తున్నాడు. టై అండ్ డై డిజైన్ చేయడంలో అతను సిద్ధహస్తుడు. అమరావతిలోని నేషనల్ ఇనిస్ట్యూట్ ఆఫ్ డిజైన్‌లో మురళి శిక్షకుడిగా వ్యవహరిస్తున్నారు. ఇటీవల మురళీ మల్టీ డైమండ్ డిజైన్ చారిని తయారు చేశాడు. ఆ చారిని విజవాడలోని వీవర్స్ సర్వీస్ సొసైటీకి పంపించాడు. అక్కడ మురళీ డిజైన్‌ను గుర్తించిన అధికారులు ఢిల్లీలోని వీవర్స్ సర్వీస్ సెంటర్‌కు డిజైన్ వివరాలను పంపించారు. అక్కడ అధికారులు వీవింగ్ సెక్షన్‌లో మురళిని జాతీయ అవార్డుకు ఎంపిక చేశారు. ఆగస్టు 7న ఢిల్లీలో రాష్ట్రపతి చేతుల మీదుగా మురళీ అవార్డు అందుకోనున్నారు. 30 సంవత్సరాలుగా వివిధ డిజైన్‌లలో చేనేత వస్త్రాలను తయారు చేస్తున్నట్టు మురళీ గురువారం రాత్రి ఆంధ్రజ్యోతికి తెలిపారు. అవార్డుకు ఎంపిక కావడం ఎంతో సంతోషానిచ్చిందన్నారు.

## అవీ..ఇవీ..

### రైతు సంక్షేమం దిశగా ప్రజా ప్రభుత్వం

● మంత్రి గొట్టిపాటి



మినుమువిత్తనాలు పంపిణీ చేస్తున్న మంత్రి

పంగులూరు, జూలై 10 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో రైతుసంక్షేమం దిశగా ప్రజా ప్రభుత్వం అడుగులు వేస్తోం దని విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ రవికుమార్ అన్నారు. చిరుసంచులు పేరుతో ప్రభుత్వం రైతులకు నూరుశాతం రాయితీపై కేటాయించిన మినుము విత్తనాల కిట్లను మంత్రి గొట్టిపాటి రైతులకు అందజేశారు. కిట్టుకు 4 కిలోల విత్తనాలు ఉంటాయని ఒక్కో రైతుకు ఒక కిట్ వంతున పంపిణీ చేస్తున్నట్లు ఏవో సుబ్బారెడ్డి మంత్రికి వివరించారు. మండలానికి 52 క్వింటాళ్ల మినుము విత్తనాలు కేటాయించినట్లు తెలిపారు. సాగు విస్తీర్ణం ఆధారంగా విత్తన పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ సింగారావు, ఎంపీడీవో స్వరూపారాణి, టీడీపీ అధ్యక్షుడు రమేష్, కేవీ.సుబ్బారావు, ఏడుకొండలు, స్వామి, సుబ్బారావు, శ్రీనివాసరెడ్డి, శేఖర్, పలువురు రైతులు పాల్గొన్నారు.

### టంగుటూరి స్మారక చిహ్నం ఏర్పాటు చేయాలి

అద్దంకిటౌన్, జూలై 10 (ఆంధ్రజ్యోతి): రాజధాని అమరావతిలో ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు స్మారక చిహ్నం ఏర్పాటు చేయాలని విశ్రాంత హెచ్‌ఎం షట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి కలెక్టర్ వెంకట మురళిని కలిసి గురువారం వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం దృష్టి తీసుకెళ్తామని కలెక్టర్ వెంకట మురళి తెలిపారు.

### 15 లోపు బీమా ప్రీమియం చెల్లించాలి

బల్లికురవ, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకంలో రైతులు వెంటనే తమ పంటల వివరాలను నమోదు చేయించుకోవాలని ఏవో పి.శ్రీనివాసరావు కోరారు. గురువారం మండలం లోని ఉప్పుమాగులూరు, రాజుపాలెం గ్రామాలలో పంటల బీమా పథకంపై రైతులకు గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ పత్తి పంటకు ఎకరాకు రైతులు ఈ నెల 15వ తేదీ లోపు రూ.1900 చెల్లించాలన్నారు. ఏదైన ప్రకృతి వైపరీత్యాలు జరిగి పంటనష్టం వాటిల్లితే బీమా ద్వారా ఎకరాకు రూ.38 వేల వరకు నష్ట పరిహారం వస్తుందన్నారు. పంటలు సాగు చేసిన రైతులు వెంటనే గ్రామాలలో ఉన్న రైతు సేవా కేంద్రాలను సంప్రదించి బీమా పథకం వివరాలను రైతులు తెలుసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈవో మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

### రెండు మోటారు సైకిళ్ల చోరీ

అద్దంకి,జూలై10(ఆంధ్రజ్యోతి):రెండు మోటారు వాహనాలు (బుల్లెట్) చోరీపై గురువారం అద్దంకి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదయ్యింది.సీఐ సుబ్బరాజు కథనం మేరకు అద్దంకి పట్టణంలోని పాత ఆంధ్రబ్యాంక్ ఎదురు నివాసం ఉండే కనమర్లపూడి గణేష్‌కుమార్, గానుగపాలెం కు చెందిన బూదాటి మల్లిఖార్జునరావు లకు చెందిన రెండు రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్ లు సుమారు రెండు నెలల క్రితం చోరీ అయ్యాయి. బాధితులు గణేష్ కుమార్, మల్లికార్జునరావు లు గురువారం ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు సిఐ సుబ్బరాజు తెలిపారు.

### పారిశుధ్య కార్యక్రమాల పరిశీలన



హెల్త్ క్లినిక్‌ను పరిశీలిస్తున్న సుధీర్

పంగులూరు, జూలై 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొండమంజులూరు గ్రామంలో స్వచ్ఛ సర్వేక్షణ్ బృందం ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, అంగన్‌వాడీలలో పారిశుధ్య కార్యక్రమాలను కేంద్రబృందం ప్రతినిధి జి.సుధీర్ పరిశీలించారు. గ్రామంలోని వ్యక్తిగత మరుగు దొడ్ల వినియోగం, వాటి నిర్వహణ, వంటి అంశాలను పరిశీలించారు. గ్రామీణ ప్రాంతంలో శానిటేషన్ వినియోగంపై ర్యాంకింగ్ కోసం చేపట్టిన ఈ సర్వే ప్రక్రియలో ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ అనంతరాజు, డిప్యూటీ ఎంపీడీవో సుమంత్, ఏఈ శివయ్య, పంచాయితీ కార్యదర్శి శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు సహదేవుడు పాల్గొన్నారు.

### ప్రయాణికులకు నాణ్యమైన సేవలు అందించండి

● జిల్లా ప్రజారవాణా అధికారి సామ్రాజ్యం




డీపీటీవో సామ్రాజ్యంకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న డీఎం

చీరాల, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : ప్రయాణికులకు నాణ్యమైన రవాణా సేవలు అందిస్తూ, రాష్ట్రంలో ఉన్నత స్థానంలో చీరాల డిపో నిలిచేందుకు సిబ్బంది కృషి చేయాలని డీపీటీవో (జిల్లా ప్రజా రవాణా అధికారి) సామ్రాజ్యం పేర్కొన్నారు. గురువారం జిల్లా అధికారి చీరాల డిపోను పరిశీలించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ శ్యామల ఆధ్వర్యంలో సాదర స్వాగతం పలికారు. మరుగుదొడ్ల పరిశుభ్రత, తాగు నీరు, ప్రయాణికులకు అందిస్తున్న సౌకర్యాలు పరిశీలించి పలు సూచనలు చేశారు. అలాగే గ్యారేజీలో ఏర్పాటు చేసిన సమావేశంలో హాజరై ఆర్టీసీకు ఆదాయం అందించడంతో మెళుకువలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

### ఇంకొల్లు పీఏసీఎస్ చైర్మన్లు వీరే

ఇంకొల్లు, జూలై 10,(ఆంధ్రజ్యోతి) : ఇంకొల్లు మండలంలో నాలుగు పీఏసీఎస్ చైర్మన్లను నియమిస్తూ జిల్లా సహకార సంఘం నుంచి గురువారం ఉత్తర్వులు వెలువడ్డాయి. ఇంకొల్లు పీఏసీఎస్ చైర్మన్‌గా కరి శ్రీనివాసరావు, కొణికి పీఏసీఎస్ చైర్మన్‌గా గంగవరానికి చెందిన బోడెంపూడి సుబ్బారావు, భీమవరం పీఏసీఎస్ చైర్మన్‌గా రావిపాటి వెంకట్రావు, పావులూరు పీఏసీఎస్ చైర్మన్‌గా నారిశెట్టి రాంబాబును నియమించినట్లు ఉత్తర్వులు అందాయి.

### దేవాలయానికి ఫ్యాన్లు బహూకరణ



ఫ్యాన్లు బహూకరిస్తున్న ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు

ఇంకొల్లు, జూలై 10,(ఆంధ్రజ్యోతి) : హరిహర ధార్మిక సేవాసమితి ఆధ్వర్యంలో ఇంకొల్లులోని పద్మాలంకమ్మ అమ్మవారి దేవాలయానికి ఫ్యాన్లు బహూకరించారు. రూ.20వేల విలువైన 10 ఫ్యాన్‌లను గురువారం అర్చకులు మధుబాబుకు అందజేశారు. దాతలను దేవాలయ కార్యనిర్వాహణాధికారి మీనిశెట్టి శ్రీనివాసరావు అభినందించారు. కార్యక్రమంలో హరిహర ధార్మిక సేవాసమితి అధ్యక్షులు నార్నె సోమేశ్వరరావు, సభ్యులు వంకాయలపాటి సతీష్, కోట హనుమంతరావు, కరి సునీల్‌కుమార్, రావి సుబ్బారావు, నార్నె శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల ప్రగతికి ప్రభుత్వం చక్కని బాటలు

● మెగా పేరెంట్ - టీచర్ సమావేశంలో ఎమ్మెల్యే ● ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో తల్లిదండ్రుల ఆత్మీయ సమ్మేళనాలు



చీరాలలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎంఎం.కొండయ్య

చీరాల, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థి దశలోని పిల్లల ప్రగతికి రాష్ట్రప్రభుత్వం చక్కని బాటలు వేస్తున్నట్లు స్థానిక శాసనసభ్యులు ఎంఎం కొండయ్య అన్నారు. మండల పరిధిలోని జాండ్రపేట ఉన్నత పాఠశాల, పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో నిర్వహించిన మెగా పేరెంట్ - టీచర్ 2.0 కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ, దేశచరిత్రలో తొలిసారిగా ఒకేరోజు 44 వేల ప్రభుత్వ విద్యాలయాల్లో పండుగ వాతావరణంలో వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే సామాజిక కార్యకర్త డొక్కా సీతమ్మ, విద్యావేత్త సర్వేపల్లి రాధాకృష్ణన్ పేర్లతో ప్రభుత్వ పథకాలు అందించి, రాజకీయ నేతల ఫోటోలు, రంగులు లేకుండా పారదర్శకమైన సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో యువనాయకులు గౌరీ అమర్నాధ్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

**అర్హులందరకీ సంక్షేమాలు**

నియోజకవర్గంలో అర్హులు అందరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తామని ఎమ్మెల్యే కొండయ్య తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని మున్సిపల్‌పరిధిలోని 3వ వార్డులో నిర్వహించారు, అలాగే మండల పరిధిలోని ఈపూరుపాలెంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఆయా ప్రాంత ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేస్తూ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.

బల్లికురవ : మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం మెగాపేరెంట్స్ టీచర్ మీటింగ్ పండగలా నిర్వహించారు. విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమాలలో ఎంపీడీవో కుసుమకుమారి, ఎంఈవో రమేష్, హెచ్‌ఎం హనుమంతురావు, శ్రీనివాసరావు, దూళిపాళ్ల శేషగిరి, పాఠశాలల పేరేంట్స్ కమిటీ ఛైర్మన్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పర్చూరు, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : విద్యాభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర కీలకమని పర్చూరు ప్రాంతీయ విద్యాభివృద్ధి సంఘం ప్రతినిధి పాబోలు ఉదయ భాస్కర్ అన్నారు. మెగా పేరెంట్స్ మీటింగ్‌లో భాగంగా గురువారం పర్చూరులోని భవనం అంజిరెడ్డి అండ్ తులాబంధుల అర్జునయ్య జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఎస్.శేషుకుమారి అధ్యక్షతన విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల నేతృత్వంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉదయభాస్కర్ మాట్లాడుతూ విద్యా వ్యవస్థను పటిష్ట పరిచాలన్న సంకల్పంతో ప్రభుత్వం తల్లిదండ్రులను భాగస్వాములను చేసిందన్నారు. కార్యక్రమానికి హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాబోలు గిరిజా కుమారి, కేఎస్‌ఆర్‌కే ప్రసాద్, కొల్లా పద్మ, చాగంటి రాంబాబు, సిరిగిరి పాపయ్య చౌదరి, తన్నీరు రాంబాబు పాల్గొన్నారు.

మండలంలోని పలుగ్రామాల్లోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో మెగా పేరెంట్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఇంకొల్లు : మండలంలో ప్రభుత్వ, ప్రైవేటు ఎయి డెడ్ పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో మెగా ఆత్మీయ సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఇంకొల్లులో జరిగిన కార్య క్రమంలో ఎంఈవో శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించి వాటి బలోపేతానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో విద్యాకమిటీ చైర్మన్ తిమోతి, పి.హనుమయ్య, మురళీ, వాసు, యడ్లూరి ప్రసాద్, ఎం.సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయులు బాలకృష్ణ, ఉపాధ్యాయ సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

చినగంజాం : మండల పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులను ఆకట్టుకున్నాయి.

పంగులూరు, జూలై 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని కొండమంజులూరు ఉన్నత పాఠశాలను ఆర్‌జేడీ లింగేశ్వరరెడ్డి గురువారం పర్యవేక్షించారు. పాఠశాలలో హోలిస్టిక్ ప్రగతి నివేదిక పత్రాల పంపిణీ, ఫోటో బూత్, పవర్ పాయింట్ ప్రజంటేషన్ కార్యక్రమాలను నిశితంగా పరిశీలించారు. గత విద్యా సంవత్సరంలో షైనింగ్‌స్టార్‌గా ఎంపికైన విద్యార్థిని వై.సుమనశ్రీతో పాటు ట్రిబుల్ ఐ.టి.లో సీట్లు సాధించిన వేదశ్రీ, భవ్యశ్రీల తల్లిదండ్రులతో ముఖాముఖి మాట్లాడారు. పాఠశాల రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం అనిత, ఎంఈవో వీరాంజనేయులు, సహదేవుడు, వీరనారాయణ, ఎస్‌ఎంసీ చైర్మన్ సంధ్యారాణి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సంతమగులూరు :మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంఈవో వేమవరపు కోటేశ్వరరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.










కొప్పెరపాడులో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, పర్చూరులో మాట్లాడుతున్న ఉదయభాస్కర్, ఇంకొల్లులో మాట్లాడుతున్న ఎంఈవో, పంగులూరులో పాల్గొన్న ఆర్‌జేడీ లింగేశ్వరరెడ్డి

# అనధికార రిసార్ట్స్ నిర్వహణపై అధికారుల విచారణ

● అధికారుల హెచ్చరికలు ధిక్కరించి అక్రమ నిర్మాణాలు ● రెండింటికి నోటీసులు ● కలెక్టర్‌కు నివేదిక అందజేత

చీరాల, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : ఒకవైపు తీరంలో అనధికార నిర్మాణాలు చేపట్టవద్దని అధికారులు చెబుతూనే ఉన్నా, అక్రమార్కులు వారి మాటలు పెడ చెవిన పెడుతున్నారు. ఇష్టారీతిగా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టి జేబులు నింపుకుంటు న్నారు. దీంతో ఇటీవల పలుమార్లు విషయం అధికారుల దృష్టికి వచ్చింది. దీంతో గురు వారం డీపీవో ప్రభాకరరావు, ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు, పొల్యూషన్ బోర్డు ఈఈ రాఘవ రెడ్డి తీరంలో పర్యటించి రిసార్ట్‌లు పరిశీలించారు. ఈ క్రమంలో వారు పరిశీలించిన రెండు నిర్మాణాలు అక్రమంగా చేపట్టినట్లు గుర్తించారు. అలాగే వారికి నోటీసులు కూడా జారీ చేశారు. నివేదికను కలెక్టర్ వెంకట మురళీకి పంపినట్లు చెప్పారు. అనంతరం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అక్రమ నిర్మాణాలను తొలగించనున్నట్లు చెప్పారు.

**గొర్రెల పెంపకం షెడ్లు ఏమయ్యాయి ?**

అధికారులు అక్రమ నిర్మాణంగా గుర్తించిన వాటిల్లో ఒక దానికి సంబంధించిన నిర్మాణం అధికారులను విస్తుగొలిపేదిగా ఉంది. ఇటీవల తీరంలో సీఆర్‌జెడ్(కోస్టల్ రెగ్యులేషన్ జోన్) నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్ట వద్దని అధికారులు అవగాహన కల్పించారు. ఈక్రమంలో ఆ పరిసరాల్లో ఏదైనా నిర్మాణం చేపట్టాలంటే అధికారులు అన్ని విధాలుగా పరిశీలన సాగిస్తు న్నారు. అయితే ఇటీవల ఓ వ్యక్తి తీరంలో గొర్రెల పెంపకం కోసం షెడ్డు నిర్మాణానికి అనుమతి కోరాడు. దీంతో పంచా యతీ అధికారులు కూడా గుడ్డిగా నమ్మి అనుమతి ఇచ్చేశారు. ప్రారంభ సమయంలో షెడ్లు ప్రారంభించి గొర్రెల పెంపకమంటూ బోర్డు కూడా ఏర్పాటు చేశారు. నెల తిరిగే సరికి ఆ షెడ్డు కాస్త రూములుగా మారింది. ఆ షెడ్డును ఆకర్షణీయంగా సిద్ధం చేసి రిసార్ట్‌గా బోర్డు మార్చేశాడు. దీంతో అధికారులు సైతం నివ్వెర పోయారు. దీనిపై కొంతకాలంగా అధికారులకు, నిర్వాహకులకు మధ్య కోల్డ్ వార్ నడిచింది. ఎట్టకేలకు నిర్వాహకులకు నోటీసులు అందజేశారు. అలాతే వాటిని త్వరలోనే తొలగించనున్నట్లు అధికారులు తెలిపారు.




తనిఖీ చేస్తున్న అధికారులు

అంగరంగ వైభవంగా ప్రారంభాలకు ఏర్పాట్లు

మరొక రిసార్ట్ నిర్వాహకుడు అనధికార నిర్మాణం చేపట్టడంతో పాటు అధికారులు చూపు మరల్చేందుకు పెద్దఎత్తున ప్రజా ప్రతినిధులకు ఆహ్వానం అందించాడు. అందుకు అనుగుణంగా ఏర్పాట్లు కూడా చేశాడు. అయితే జిల్లా అధికారుల జోక్యంతో అప్రమత్తమైన ప్రజాప్రతినిధులు ప్రారంభానికి గైరుహాజరై జాగ్రత్త పడ్డారు.

### ఉద్యోగ నైపుణ్యాల కోర్సులను సద్వినియోగపర్చుకోండి



కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ డాక్టర్ వి.మోహనరావు

అద్దంకిటౌన్, జూలై 10(ఆంధ్రజ్యోతి): కళాశాల విద్యాశాఖ, బెంగుళూరుకు చెందిన ఉన్నతి ఫౌండేషన్ కుదుర్చుకున్న ఒప్పందంలో భాగంగా నూతనంగా ఉద్యోగ నైపుణ్యాలపై ప్రతే ్యక శిక్షణ కోర్సులను అర్హులైన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.మోహనరావు అన్నారు. గురువారం కేఆర్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు నూతనంగా ఏర్పాటు చేసిన కోర్సు ఇతర కోర్సులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 30 రోజుల పాటు రోజు ప్రతి రోజు మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు శిక్షణ ఇ వ్వనున్నట్లు తెలిపారు. ఉన్నతి ఫౌండేషన్ ప్రతినిధి డి.సృజన్ మాట్లాడుతు ఉన్నతి ఫౌండేషన్ ఎటువంటి లాభాపేక్షలేని స్వచ్ఛంద సంస్థ అని, ఈ సంస్థ దేశ వ్యాప్తంగా ఒక మిలియన్ యువతకు శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పిస్తోందన్నారు.. ఎంప్లాయిబిలిటి స్కిల్స్‌పై డిగ్రీ చివరి సంవత్సరం చదవుతున్న విద్యార్థులకు శిక్షణ నిర్వహించి ఈ-సర్టిఫికేట్ అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వివిధ విభాగాల సమన్వకర్తలు అధ్యాపకులు వి.సత్యనారాయణ, షేక్ మస్తాన్‌వలి, షర్మిల రాణి, ఏ.శికామణి, వినుకొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### మహిళామండలిలో ఆరోగ్య పరీక్షలు

చీరాల, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని మహిళమండలిలో గురువారం హైరిస్క్ ఉన్న వ్యక్తులకు హెపటైటిస్ బి, సి పరీక్షలు నిర్వహించారు. జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం, మెడికల్ అండ్ హెల్త్ వారు సంయుక్తంగా నిర్వహించిన పరీక్షల్లో ప్రతినిధులు మాట్లాడుతూ హెచ్‌ఐవితో పాటు ఇతర వైరల్ ఇన్‌ఫెక్షన్స్ తగ్గించేందుకు ఇది తొలి అడుగని వివరించారు. (ఏపిఎస్‌ఏసిఎస్)స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మేరకు పరీక్షలు నిర్వహిచినట్లు చెప్పారు. కారయక్రమంలో ప్రాజెక్టు మేనేజర్ వెంకటరావు, ఏఎన్‌ఎం సీయోను కుమారి, జ్యోతి, సంధ్యారాణి, దానమ్మ, దివ్యభాను, విజయ్, శిరీష, గీత తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు రాతపుస్తకాలు, అట్టల అందజేత

అద్దంకిటౌన్, జూలై 10 (ఆంధ్రజ్యోతి): మండలంలో బొమ్మనంపాడు ప్రాథమిక పాఠశాలలో గురువారం తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం హెచ్‌ఎం బీ.చంద్రశేఖరరావు అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామా నికి చెందిన ఎస్‌బీఐ విశ్రాంత ఉద్యోగి యరమోతు నాగేశ్వరరావు విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, పలకలు అందజేశారు. గ్రామ మాజీ సర్పంచ్ యర మోతు అచ్చమ్మ జ్ఞాపకార్థం కుమారుడు ఉపాధ్యాయుడు ఆదినారాయణ పాఠ శాలకు సీలింగ్ ఫ్యాన్‌ను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ యరమోతు శ్రీను, వైస్ చైర్మన్ యరమోతు మనిషా, ఉపాధ్యాయుడు షేక్ మస్తాన్‌వలి, చెన్నుపాటి రామారావు, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

### పారిశుధ్యం, తాగునీటిపై దృష్టి సారించండి

● ఎంపీడీవో స్వరూపారాణి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో

పంగులూరు, జూలై 10 (ఆంధ్ర జ్యోతి): గ్రామాల్లో పారిశుధ్యం, తాగునీరు ప్రధాన అంశాలుగా అధికారులు, సిబ్బంది పనిచేయాలని ఎంపీడీవో స్వరూపారాణి అన్నారు. పంగులూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం గురువారం ఎంపీపీ తేళ్లనాగమ్మ అధ్యక్షతన నిర్వహించారు. రీసర్వే జరిగిన గ్రామాలలో పలుచోట్ల జాయింట్ ఎల్‌పీఎంలు నమోదయ్యాయని, వాటిని విడగొట్టేందుకు రైతులు సమష్టిగా ముందుకు రావాలని తహసీల్దార్ సింగారావు కోరారు. దివ్యాంగులు 60 ఏళ్లుదాటిన వృద్ధులకు ఇంటివద్దనే రేషన్ అందజేయనున్నట్లు తెలిపారు. ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలకు భీమా సౌకర్యం పొందేందుకు ప్రీమియం చెల్లించాలని ఏవో సుబ్బారెడ్డి సూచించారు. మండలంలో నూతనంగా రోడ్ల నిర్మాణానికి అలవలపాడు నుండి రేణంగివరం వరకు రూ.2.80 కోట్లు, చందలూరు నుంచి గంగవరం రోడ్డు పునర్నిర్మాణానికి రూ.2 కోట్లు, కొండ మంజులూరు కొండపైకి ఘాట్‌రోడ్డు నిర్మాణానికి కోటి రూపాయల నిధులు మంజూరయినట్లు పీఆర్‌ఏఈ హనుమంతరావు తెలిపారు. గత విద్యా సంవత్సరంలో 11 మంది విద్యార్థులకు ట్రిబుల్ ఐటీ సీట్లు లభించాయని ఎంఈవో వీరాంజనేయులు తెలిపారు. కార్యక్రమంలో విద్యుత్‌శాఖ ఏఈ ఆంజనేయులు డాక్టర్ బాల రాజేశ్వరి, పశువైద్యాధికారి మురళీకృష్ణ, ఉద్యానాధికారి దివ్య, జడ్పీటీసీ సభ్యురాలు. రాయిణి ప్రమీల, మండల ఉపాధ్యక్షులు ఎర్రం శ్రీనివాసరెడ్డి, ఏపీఎం. కోటేశ్వరరావు, ఏపీవో సంతోషం, హౌసింగ్ ఏఈ కిషోర్, రాంబాబు, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో గురుపౌర్ణమి వేడుకలు





నక్కబొక్కలపాడు, రావినూతలలో పూజలందుకుంటున్న సాయిబాబా

మేదరమెట్ల, జూలై 10(ఆంధ్రజ్యోతి): గురుపౌర్ణమి సందర్భంగా మండలంలోని అన్ని సాయిబాబా దేవాలయాలల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం ఉదయం నుండే బాబా మందిరాలు ప్రత్యేకంగా అలకరించడంతో పాటు అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని రావినూతల, దైవాలరావూరు గ్రామాలల్లో పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు సాయిబాబా దేవాలయాలకు హాజరై ప్రత్యేక పూజలల్లో పాల్గొన్నారు.

బల్లికురవ : మండలంలోని నక్కబొక్కలపాడు హనుమాన్‌సాయి మందిరం, ఉప్పుమాగులూరు సాయిబాబా దేవాలయంలో గురువారం గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా సాయిబాబా దేవాలయాలను భక్తులు పెద్దఎత్తున దర్శించుకొని ప్రత్యేక హరతులు నిర్వహించారు. నక్కబొక్కలపాడు దేవాలయంలో మృత్యుంజయ హోమం, అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో పలు గ్రామాలకు చెందిన సాయి భక్తులు పాల్గొన్నారు.

మార్టూరు :గురుపౌర్ణిమ వేడుకలు గురువారం మండలంలోని సాయిబాబా దేవాలయాల్లో భక్తులు ఘనంగా నిర్వహించారు. మార్టూరులో బొడ్డురాయి కూడలి సమీపంలోని బాబా దేవస్థానంలో భక్తులు స్వామి వారికి హారతులు, ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అదేవిధంగా స్వామి వారిని పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఇంకా పడమర బజారున వాటర్ ప్లాంటు సమీపంలోని దేవస్థానంలో కూడా ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు, భక్తులకు అన్నదానం చేశారు. సాయంత్రం మార్టూరు గ్రామంలో అర్చకులు కొండకావూరి హరిబాబు పర్యవేక్షణలో స్వామి వారిని ఉత్సవ మూర్తిని ట్రాక్టరుపై ప్రత్యేకంగా అలంకరించి గ్రామోత్సవం నిర్వహించారు. భక్తులు గ్రామోత్సవాన్ని తిలకించి, స్వామి వారి ప్రసాదాన్ని స్వీకరించారు. యద్దనపూడి మండలంలోని గన్నవరం గ్రామంలో సాయిబాబా దేవస్థానంలో భక్తులు గురుపౌర్ణిమ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

పంగులూరు : మండలంలోని ముప్పవరం, పంగులూరు గ్రామాలలో గురువారం గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముప్పవరం గ్రామంలోని శ్రీలక్ష్మీ గణపతి షిర్డీ సాయిబాబా ఆలయంలో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. స్వామివారికి హారతి, పంచామృత అభిషేకాలు, చతుర్వేదపారాణం, ఉత్సవమూర్తికి పంచామృతంతో అభిషేకం, సామూహిక సత్య వ్రతములు, విశేష పూజలు నిర్వహించారు. వేలాదిమంది భక్తులు తరలిరాగా వారందరికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ప్రదాన అర్చకులు సర్వేపల్లి దివ్యరూపాచారి ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు జరిగాయి.



మార్టూరు తూర్పుబజారులో బాబా గ్రామోత్సవం

అద్దంకి: గురుపౌర్ణమి సందర్భంగా గురువారం పలు దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అద్దంకి పట్టణంలోని సాయిబాబా దేవాలయం, దత్తపాదుకా క్షేత్రం, శింగరకొండలోని సాయిబాబా దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు.

చినగంజాం, జూలై 10(ఆంధ్రజ్యోతి) : స్థానిక హనుమసాయి కుటీరంలోని షిరిడి సాయి మందిరంలో, మున్నంవారిపాలెం రైల్వే గేటు కూడలిలోని షిరిడి సాయిబాబా మందిరంలో గురువారం గురుపౌర్ణమి వేడుకలను వైభవంగా నిర్వహించారు. షిరిడి సాయి మందిరాల్లో గురుపౌర్ణమిని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో సాయినాథునికి ఉదయం సుప్రభాతసేవ, కాకడహారతి అనంతరం బాబావారి మూలవిరాట్‌కు అభిషేకాలు నిర్వహించారు. మందిరాల్లోని సాయిబాబాని నూతన వస్త్రాలు, అభరణాలు, పలు రకాల పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించి, విశేషపూజలు నిర్వహించారు. భక్తులు సాయినాథునికి ప్రత్యేక పూజలు జరిపారు. భక్తులు ధునిలో కొబ్బరికాయలు వేసి మొక్కులు తీర్చుకున్నారు. మధ్యాహ్నం హారతి తదనంతరం ఆలయాల ప్రాంగణాల్లో భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. రాత్రి సంధ్యాహారతి అనంతరం బాబాకి పుష్పాభిషేకం, శేషహారతి కార్యక్రమాలను నిర్వహించారు. అంకిత సాయి భక్తుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాల్లో పరిసర గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.